తెలుగు దిన పత్రిక

http://aksharagalam.com

# అక్షరగళం

నిజం..నిర్భయంగా

హైదరాబాద్ | ఆదివారం | 11-01-2025 | సంపుటి-03 | సంచిక-217 | పేజీలు - 08 | వెల:3/–

## దగ్గుమందుపై నిషేధం

ప్రజలకు తెలంగాణ డ్రగ్ కంట్రోల్ కీలక హెచ్చరిక జారీ చేసింది. ఆల్మంట్`కిడ్ సిరప్ వినియోగాన్ని వెంటనే నిలిపేయాలని ఆదేశించింది. పిల్లలకు అలర్జీ, జ్వరం, ఆస్తమా వంటి సమస్యలకు ఆల్మంట్`కిడ్ సిరప్‌ను వినియోగిస్తుంటారు. అయితే ఈ సిరప్‌లో విషపూరితమైన ఇథలీన్ గ్లైకాల్ కలుషితమై ఉన్నట్లు గుర్తించారు. కోల్‌కతాలోని సెంట్రల్ డ్రగ్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ నుంచి వచ్చిన రిపోర్ట్ ఆధారంగా తెలంగాణ డ్రగ్ కంట్రోల్ ఈ మేరకు హెచ్చరికలు జారీ చేసింది.

– హైదరాబాద్,జనవరి 10:





## సంక్రాంతి రద్దీకి మరిన్ని రైళ్లు

### హైదరాబాద్`విజయవాడ మధ్య మరో 10 స్పెషల్ ట్రైన్స్

**అక్షరగళం, హైదరాబాద్,జనవరి 10:**

ఈ ఏడాది సంక్రాంతి రద్దీ దృష్ట్యా సౌత్ సెంట్రల్ రైల్వే మరిన్ని ప్రత్యేక రైళ్లు నడపనుంది. హైదరాబాద్`విజయవాడ మధ్య మరో 10 సంక్రాంతి స్పెషల్ ట్రైన్స్ వివరాలను దక్షిణ మధ్య రైల్వే కొంచెంసేపటి క్రితం ప్రకటించింది. ఛైర్ కార్, జనరల్ బోగీలతో నడిచే ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపింది. ఛైర్ కార్ బోగీల్లో ముందస్తు రిజర్వేషన్ చేసుకునే సదుపాయం కల్పించారు. రిజర్వేషన్ చేసుకోని వారి కోసం రైలులో సగానికి పైగా జనరల్ బోగీల ఏర్పాటు చేయడం విశేషం. పండగకు ముందు, తర్వాతి రోజుల్లో ఈ ప్రత్యేక రైళ్లు వివిధ మార్గాల్లో రాకపోకలు సాగిస్తాయి. ఈనెల 11, 12, 13, 18, 19 తేదీల్లో ఉదయం 6.10 గంటలకు హైదరాబాద్ నుంచి విజయవాడకు సంక్రాంతి ప్రత్యేక రైళ్లు ఈనెల 10, 11, 12, 17, 19 తేదీల్లో మధ్యాహ్నం 2.40 గంటలకు విజయవాడ నుంచి సంక్రాంతి పండుగ వేళ ఇప్పటికే నడుస్తున్న 150కిపైగా అదనపు ట్రైన్స్‌కు ఇవి అదనం. అయితే, ఇవాళ ప్రకటించిన ప్రత్యేక రైళ్లు.. కేవలం విజయవాడ వరకు మాత్రమే నడుపుతున్నారు.

మిగతా 2లో

# వైద్యులు సామాజిక బాధ్యత మరవ వద్దు



### సాంకేతిక పరిజ్ఞానాన్ని అప్‌గ్రేడ్ చేసుకోవాలి

### ఫెలోస్ ఇండియా కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి

**అక్షరగళం,హైదరాబాద్,జనవరి10:**

ప్రజలు, సమాజంపై వైద్యులు తమ బాధ్యతను ఎప్పటికీ మరచిపోవద్దని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వైద్యులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అప్‌గ్రేడ్ చేసుకోవాలని.. అయితే, ప్రజల నాడి పట్టుకోవడం మరిచిపోవద్దని సీఎం సూచించారు. హైదరాబాద్ హెచ్ఐసీసీలో ఇంటర్నేషనల్ కార్డియాలజీ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫెలోస్ ఇండియా కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గుండె జబ్బులను నివారించే మిషన్‌లో అందరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రజారోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వ పాలసీలు మెరుగుపరచడానికి వైద్యులతో కలిసి పనిచేసేందుకు సిద్ధమని.. సూచనలు ఇవ్వాలని

మిగతా 2లో

## పంజాగుట్ట ఆలయంలో బండి పూజలు

### మోడీ గోత్నామాలతో అర్చన

**అక్షరగళం, హైదరాబాద్,జనవరి 10:**

పంజాగుట్టలో ఉన్న శ్రీదుర్గా భవాని ఆయలంలో కొలువైన దుర్గామల్లేశ్వర స్వామిని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ గోత్రనామాలతో ఆయన అర్చన చేయించారు. ఆలయ కమిటీ కేంద్ర మంత్రిని శాలువాతో సన్మానించింది. ఆలయంలో కొలువైన దుర్గాభవాని అమ్మవారు, మేధా దక్షిణామూర్తి స్వామిని కూడా ఆయన దర్శించుకుని పూజలు చేశారు. కేంద్ర మంత్రిని పూలమాల, శాలువాతో ఆలయ కమిటీ సత్కరించింది. సుమారు 15 నిమిషాల పాటు శ్రీదుర్గాభవాని ఆలయంలో కేంద్ర మంత్రి గడిపారు. సోమనాథ్ ఆలయంపై దాడి జరిగి వెయ్యేళ్లు అయిన సందర్భంగా బీజేపీ పార్టీ సోమనాథ్ స్వాభిమాన్ పర్వం నిర్వహిస్తోంది. వెయ్యేళ్లు ఆటుపోట్లు ఎదుర్కొన్నప్పటికీ ఆ ఆలయం ఇప్పటికీ సగర్వంగా, వైభవోపేతంగా నిలబడిరది. అయితే ఆలయ పునర్ నిర్మాణం చేపట్టి 75 ఏళ్లు అవుతున్నది. 1951లో ఆ ఆలయాన్ని రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ సమక్షంలో భక్తుల కోసం తెరిచారు.



# తెలంగాణలోని ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయండి

### ట్రిపుల్ ఆర్ ప్రాజెక్టును సత్వరం చేపట్టేలా చూడండి

### హైదరాబాద్‌లో ఐఐఎ ఏర్పాటుకు సహకరించండి

### మూసీ రివర్ ఫ్రంట్‌కు ఆర్థిక చేయూతను ఇవ్వండి

### ప్రీ బడ్జెట్ సమావేశంలో కేంద్రానికి భట్టి వినతి

**అక్షరగళం, న్యూఢిల్లీ,జనవరి10:**

తెలంగాణలోని ప్రధాన ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయాలని.. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరారు. శనివారం న్యూఢిల్లీలోని అశోకా హోటల్లో ప్రి బడ్జెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి.. ఈ మేరకు కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు. బడ్జెట్ ముందస్తు సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడిన ఆయన తెలంగాణ రాష్ట్రాలతో బడ్జెట్ ముందస్తు సంప్రదింపులు జరుపుతున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఒక దేశం కేంద్ర`రాష్ట్రాల సమన్వయం ద్వారానే పురోగమిస్తుంది. కేంద్ర బడ్జెట్ తయారీలో రాష్ట్రాలను భాగస్వామ్యం చేయడం ముఖ్యమైన చొరవ. ఇది సహకార సమాఖ్య స్ఫూర్తిని బలోపేతం చేస్తుంది. అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్యాన్ని సాధించడంలో సహాయపడుతుందని

మిగతా 2లో





## మియాపూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్

### రూ.3వేల కోట్లకుపైగా విలువ చేసే ప్రభుత్వ భూమి స్వాధీనం

**అక్షరగళం, హైదరాబాద్,జనవరి10:**

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్ నిర్వహించింది. రూ.3వేల కోట్లకుపైగా విలువ చేసే ప్రభుత్వ భూమిని అక్రమార్కుల చెర నుంచి విడిపించింది. మక్తా మహబూబ్ పేటలోని సర్వే నెంబరు 44లో తప్పుడు పత్రాలతో 43 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. 159 సర్వే నెంబర్‌లోని భూమి

మిగతా 2లో

# జగన్‌కు నాగరికత తెలియదు...



### నది తీరాల్లోనే నాగరికత వెల్లి విరిసింది

### సింధూ నాగరికత గురించి జగన్ చదివితే మంచిది

### గొడవలు పడితే నష్టపోయేది తెలుగువారే

### మీడియాతో ముఖ్యమంత్రి చంద్రబాబు

**అక్షరగళం, అమరావతి,జనవరి 10:**

నీటి విషయంలో గొడవలు పడితే నష్టపోయేది తెలుగు ప్రజలేనని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. రెండు తెలుగురాష్ట్రాలు బాగుండేలా చూడటం తప్పెలా అవుతుందని ప్రశ్నించారు. మిగులు జలాలను సద్వినియోగం చేసుకుంటే రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయన్నారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో సీఎం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. రాయలసీమకు నీరందించామనటానికి పట్టిసీమ ప్రత్యక్ష ఉదాహరణ అని గుర్తుచేశారు. ఆ ప్రాజెక్టు ఫలితంగానే ఉద్యానరంగం అభివృద్ధి చెందిందన్నారు. పూర్తిచేయకుండా 2020లోనే నిలిపివేసిన రాయలసీమ లిఫ్ట్‌తో స్వార్థరాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. కేవలం మట్టిపనులు చేసి రూ.900కోట్లు బిల్లులు చేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రయోజనాలే తమకు ముఖ్యమని, నీటి విషయంలో రాజీపడేది లేదని మరోసారి స్పష్టం చేశారు. జగన్‌కు నాగరికత తెలిస్తే నదుల గురించి దుష్ప్రచారం చేయరని చంద్రబాబు అన్నారు. సింధు నాగరకత ఎలా వచ్చిందో అతను తెలుసుకుంటే

మిగతా 2లో

## మహిళా అధికారిపై తప్పుడు వార్తలు

### వారి కుటుంబాలు ఎంతగా బాధపడతాయో తెలియదా

### కొడుకు చనిపోవడంతోనే నేను సగం చచ్చిపోయా

### మీడియా కథనాలపై మంత్రి కోమటిరెడ్డి అసహనం

**అక్షరగళం, హైదరాబాద్,జనవరి 10:**

కొందరు మంత్రులపై ఇటీవల వస్తున్న ఆరోపణల్ని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్రంగా ఖండిరచారు. కుటుంబాలను ఇబ్బందిపెట్టేలా రాతలు రాయొద్దని హితవు పలికారు. మహిళా ఐఏఎస్‌పైనా దుష్ప్రచారం చేయడం దురదృష్టకరమని కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు. మంత్రి హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. మహిళా అధికారులపై పలు మీడియా సంస్థల్లో తప్పుడు కథనాలు ప్రసారం కావడంపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పందించారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ..

మిగతా 2లో





## ఉద్యోగులకు ప్రమాద బీమా పథకం

### సుమారు 5.14 లక్షల మందికి లబ్ధి

**అక్షరగళం, హైదరాబాద్,జనవరి 10:**

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాల్లో వెలుగులు నింపేలా రాష్ట్ర ప్రభుత్వం ఒక భారీ నిర్ణయాన్ని ప్రకటించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం, ప్రభుత్వ ఉద్యోగులందరికీ

మిగతా 4లో

## మేడారం జాతరలో పక్కాగా వైద్య సౌకర్యం

### భక్తులకు తక్షణ సేవలు అందించేలా ప్రణాళిక

### జాతరలో భక్తుల సంఖ్యకు అనుగుణంగా మెడికల్ క్యాంపులు

### వైద్యాధికారులకు మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశం

02






02

## వైద్యులు బిజీగా ఉన్నా... పేదలను విస్మరించరాదు

### ఒక్కరోజైనా గ్రామాలకు తరలి సేవలు అందించాలి

### రంగరాయ మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థులతో పవన్

## మహిళా ఐఎఎస్‌పై తప్పుడు కథనాలు తగవు

### ఇలాంటి కథనాలతో ఆత్మస్థయిర్యం దెబ్బతీయవద్దు

### పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు



**అక్షరగళం, హైదరాబాద్,జనవరి10:**

తెలంగాణకు చెందిన మహిళా ఐఏఎస్ అధికారిపై ఓ మీడియాలో తప్పుడు కథనాలు ప్రసారమవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. వ్యక్తుల ప్రైవేట్ జీవితాలపై చర్చ చేయడం బాధాకరమని అన్నారు. వాస్తవానికి దూరంగా కథనాలు వస్తున్నాయని ఆగ్రహించారు. ఎంతో కష్టపడితే తప్ప మంత్రులు ఈ స్థాయికి చేరుకోరని.. అలాంటి వారిపై మీడియా సంస్థలు నిరాధారమైన వార్తలను ప్రచురించడం మానేయాలని విజ్ఞప్తి చేశారు. శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. శ్రీరాముడికి బీజేపీలో సభ్యత్వం

మిగతా 2లో

# వైద్యులు సామాజిక బాధ్యత మరవ వద్దు

(మొదటిపేజీ తరువాత)



సీఎం పేర్కొన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు.. వైద్యులు స్వచ్ఛందంగా సీపీఆర్ నేర్పిస్తే చాలా మంది ప్రాణాలు కాపాడగలరని సీఎం అభిప్రాయపడ్డారు. తాను వైద్యుడిని కాకపోయినప్పటికీ.. సామాజిక రుగ్మతలకు చికిత్స చేసే డాక్టర్‌నని సీఎం వ్యాఖ్యానించారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ప్రభుత్వం, వైద్యులు కలిసి పనిచేద్దామని సీఎం అన్నారు. నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ కోసం అందరూ కృషి చేయాలని కోరారు. లైఫ్ సైన్సెస్, ఫార్మా, హెల్త్ కేర్ అనుబంధ రంగాల్లో ఆవిష్కరణల కేంద్రంగా హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఆరోగ్య సంరక్షణలో ప్రపంచంలోనే అత్యుత్తమంగా తెలంగాణ ఉండాలని సీఎం ఆకాంక్షించారు.

# మేడారం జాతరలో పక్కాగా వైద్య సౌకర్యం



**హైదరాబాద్,జనవరి10:** మేడారం సమ్మక్క`సారలమ్మ జాతరకు వచ్చే కోట్లాది మంది భక్తులకు వైద్యపరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. చిన్నపాటి అనారోగ్య సమస్య వచ్చినా తక్షణం స్పందించి వైద్యం అందించేలా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ మేరకు శనివారం ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జాతర ఏర్పాట్లపై పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రూపొందించిన ప్రణాళికను మంత్రి పరిశీలించారు. ఇప్పటికే లక్షల మంది భక్తులు ముందస్తుగానే జాతరకు వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే గద్దెల వద్ద, జంపన్న వాగు సమీపంలో, ఆర్టీసీ బస్ స్టాండ్ వద్ద 3 వైద్య శిబిరాలను ప్రారంభించామని అధికారులు మంత్రికి వివరించారు. భక్తుల సంఖ్య పెరుగుతున్నందున జాతర పరిసరాలలో మరిన్ని మెడికల్ క్యాంపులను ముందస్తుగానే ప్రారంభించాలని అధికారులకు మంత్రి సూచించారు. తక్షణమే మేడారం వెళ్లి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించాలని పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రవీందర్ నాయక్‌ను మంత్రి ఆదేశించారు.భక్తులు మేడారం బయలుదేరిన దగ్గరి నుంచి.. అమ్మవార్లను దర్శించుకుని క్షేమంగా ఇళ్లకు చేరేంత వరకు వైద్య సేవలు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. మేడారం చేరుకునే అన్ని రూట్లలోనూ మెడికల్ క్యాంపులు ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు.జాతరలో అత్యవసర వైద్య సేవల కోసం మేడారంలోని టీటీడీ కల్యాణ మండపంలో 50 పడకలతో కూడిన ప్రధాన హాస్పిటల్ (శ్రీ సమ్మక్క సారలమ్మ వైద్యశాల) ఏర్పాటు చేసినట్లు అధికారులు మంత్రికి వివరించారు. దీనికి అదనంగా జంపన్న వాగు, ఇంగ్లీష్ మీడియం స్కూల్ వద్ద 6 పడకల సామర్థ్యంతో రెండు మినీ హాస్పిటళ్లు, జాతర పరిసరాల్లో 30 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వివిధ జిల్లాల నుంచి భక్తులు వచ్చే 8 ప్రధాన రూట్లలో, ఎక్కడా వైద్య సేవలకు లోటు రాకూడదని మంత్రి సూచించారు. ఇందుకోసం 42 ఎన్`రూట్ మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేశారు. ముఖ్యంగా హనుమకొండ ? మేడారం రూట్‌లో అత్యధికంగా 9 క్యాంపులు, ఛత్తీస్‌గఢ్ నుంచి వచ్చే భక్తుల కోసం 6 క్యాంపులు, భద్రాచలం రూట్‌లో 5 క్యాంపులు ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడిరచారు. అయితే.. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి భారీగా వైద్య సిబ్బందిని మోహరించాలని మంత్రి ఆదేశించారు. పూర్వ వరంగల్, ఖమ్మం జిల్లాల నుంచి మొత్తం 3,199 మంది సిబ్బందిని విధుల్లోకి తీసుకున్నామని అధికారులు తెలిపారు. ఇందులో 72 మంది స్పెషలిస్టులు, 42 మంది లేడీ డాక్టర్లతో కలిపి 544 మంది వైద్యులు విధుల్లో ఉంటారు. వీరికి తోడుగా 2,150 మంది పారామెడికల్ సిబ్బంది (నర్సులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు) షిఫ్టుల వారీగా 24 గంటల పాటు సేవలు అందించనున్నారు. గుండెపోటు, ప్రమాదాల వంటి అత్యవసర సమయాల్లో గోల్డెన్ అవర్లో చికిత్స అందించేలా 35 అంబులెన్సులను సిద్ధం చేశామని ధికారులు తెలిపారు. మెరుగైన వైద్యం అవసరమైతే పేషెంట్లను ములుగు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌కు, వరంగల్ ఎంజీఎంలకు తరలించాలని మంత్రి సూచించారు. ఈ రెండు హాస్పిటళ్లలో నెల రోజుల పాటు డాక్టర్లు, సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. చిన్నపిల్లల మందుల దగ్గరి నుంచి పాముకాటు విరుగుడు ఇంజెక్షన్ల వరకు 248 రకాల మందులు, సర్జికల్ సామాగ్రిని ద్వారా ముందస్తుగానే సిద్ధం చేసినట్లు అధికారులు మంత్రికి వివరించారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే జనవరి 25వ తేదీ నుంచి అన్ని వైద్య శిబిరాలు పూర్తిస్థాయిలో పనిచేసేలా ప్రణాళిక రూపొందించా మన్నారు. ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి, క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు.



# సంక్రాంతి రద్దీకి మరిన్ని రైళ్లు

(మొదటిపేజీ తరువాత)

ఇప్పటికే నడుస్తున్న సంక్రాంతి స్పెషల్ ట్రైన్స్ మాత్రం నర్సాపురం, కాకినాడ, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, మచిలీపట్నం, నాందేడ్ వరకూ నడుస్తున్నాయి.ప్రత్యేక రైళ్ల నిర్వహణ విషయంలోనూ దక్షిణ మధ్య రైల్వే శాఖ జాగ్రత్తలు తీసుకుంది. చాలా ట్రైన్‌స్‌ను చర్లపల్లి నుంచి బయల్దేరేలా షెడ్యూల్ చేసింది. దీంతో పునర్నిర్మాణంలో ఉన్న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌పై భారం పడకుండా జాగ్రత్త పడిరది. ఒక్క చర్లపల్లి రైల్వే స్టేషన్ నుంచే కాకుండా కొన్ని రైళ్లు బేగంపేట్, హైటెక్ సిటీ, లింగంపల్లి నుంచీ ఎక్కేలా ప్లాన్ చేసింది. ఇదిలా ఉంటే, సంక్రాంతి పండుగను ఆనందంగా తమ సొంత ఊర్లలో జరుపుకునేందుకు నగరవాసులు భారీ సంఖ్యలో ప్లలెలకు క్యూకడుతున్నారు. దీంతో టోల్ ప్లాజాలు, విజయవాడ వైపు వెళ్లే రోడ్లు ట్రాఫిక్‌తో కిటకిటలాడుతున్నాయి.ఎవరైనా ఈ సిరప్ నియోగిస్తుంటే తక్షణమే నిలిపేయాలని టీజీసీఏ సూచనలు చేసింది. అలాగే సిరప్ వినియోగ సమాచారాన్ని సమీప డ్రగ్ కంట్రోల్ అధికారికి ఇవ్వాలని సూచించింది. పిల్లలకు వాడే సిరప్ కావడంతో మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఇథిలీన్ వల్ల కిడ్నీ సమస్యలు, న్యూరాలజికల్ డ్యామేజ్ వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని చెబుతున్నారు. తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ జనరల్ ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. ఇటీవలి కాలంలో దేశవ్యాప్తంగా పిల్లల సిరప్‌లలో ఇలాంటి కలుషితాలు గుర్తిస్తుడడం వల్ల ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న తలసాని

**తిరుమల,జనవరి 10:** బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ శనివారం తన కుటుంబసభ్యులతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు ఆలయ అర్చకులు ఆయనకు సాదర స్వాగతం పలికారు. వేదమంత్రాలతో ఆశీర్వదించారు. స్వామివారి దర్శనం అనంతరం బయటికి వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు.తిరుమల వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలు అంతా సుఖ సంతోషాలతో ఉండాలని తలసాని ఆకాంక్ష వెలిబుచ్చారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మహిళా అధికారిపై తప్పుడు వార్తలు

(మొదటిపేజీ తరువాత)



మహిళా అధికారులపై చెప్పలేని భాషలో కొన్ని ఛానల్స్, సోషల్ మీడియాలో వార్తలు రాయడాన్ని మంత్రి తీవ్రంగా ఖండిరచారు. మహిళా అధికారులను బదిలీ చేసే అధికారం సీఎంకే ఉంటుందని.. జిల్లా మంత్రులకు చెప్పి ముఖ్యమంత్రి బదిలీ చేయరని స్పష్టం చేశారు. ఎంతో కష్టపడితే ఐఏఎస్, ఐపీఎస్ అవుతారని.. అలాంటి వారిపై అభాండాలు వేయొద్దని హితవుపలికారు. మహిళా అధికారులను మానసికంగా ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. రాజకీయాల్లో విమర్శలు, ప్రశంసలు సహజమని.. వాటిని తాము తట్టుకుంటామని.. కానీ ఐఏఎస్ అధికారుల ఫ్యామిలీ ఎలా తట్టుకుంటుందని మంత్రి కోమటి రెడ్డి ప్రశ్నించారు. 'మా మీద వేస్తే మేము, మా కుటుంబసభ్యులు, బంధువులు బాధపడతారు. రాసినవారు మేము చేసినట్లు చూశారా?.. దేవుడు అంటే నాకు నమ్మకం.. నేను తెలిసి ఏ తప్పు చేయను. నా కొడుకు చనిపోయినప్పుడే నేను సగం చనిపోయా. ఇంకా మానసికంగా ఇబ్బంది పెట్టొద్దు. నన్ను అవమానించి ఏం సాధిస్తారు?. నేను తప్పు చేస్తే దేవుడు శిక్షిస్తాడు' అని అన్నారు. ప్రభుత్వాన్ని అప్రదిష్టపాలు చేయాలనే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. తప్పుడు వార్తల మీద విచారణ జరిపించాలని మంత్రి కోమటిరెడ్డి కోరారు. సినిమా టికెట్ల రేట్ల పెంపుపై మంత్రి కొమటిరెడ్డి స్పందిస్తూ.. సినిమా ఇండస్ట్రీ గురించి పట్టించుకోవడం మానేసినట్లు తెలిపారు. సినిమా టికెట్ల ధరల పెంపుపై తన దగ్గరకు రావొద్దని చెప్పానని.. దీంతో ఎవరూ తనను కలవడానికి రావడం లేదని చెప్పారు. పుష్ప సినిమా సందర్భంగా ఓ మహిళ చనిపోవడం బాధాకరమన్నారు. అప్పటి నుంచే టికెట్ల రేట్ల పెంపు కోసం తన దగ్గరకు రావొద్దని చెప్పానని ఆయన అన్నారు. నిన్నటి సినిమాకు టికెట్ల ధరల పెంపు, రేపటి సినిమాకూ టికెట్ రేట్లు పెంచిన విషయం తనకు తెలీదని చెప్పారు. టికెట్ల రేట్ల పెంపుపై తాను సంతకం చేయలేదని స్పష్టం చేశారు. ఆ విషయంలో ఏం జరుగుతుందో తెలీదని మంత్రి కోమటిరెడ్డి వెల్లడిరచారు. సంక్రాంతికి సొంతూళ్లకు వెళ్లే వాహనాలతో రోడ్లపై రద్దీ పెరుగుతోందని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. బాటిల్ నెక్ ప్లేస్ ఉన్న వద్ద జామ్ ఎక్కువ అవుతోందన్నారు. ఈసారి 12 లక్షల వాహనాలు వెళతాయని అంచనా వేసినట్లు తెలిపారు. ఈరోజు నుంచి ట్రాఫిక్ జామ్ ఉంటుందని.. రద్దీ ఎక్కువ ఉన్నప్పుడు టోల్ ఛార్జీ లేకుండా గేట్ ఎత్తేయాలని చెప్పామని అన్నారు. ప్రత్యామ్నాయ రూట్స్‌లో ప్రయాణికులు వెళ్లాలని సూచించడం జరిగిందన్నారు. ప్రతీ 20 కిలోమీటర్లకు ఒక అంబులెన్స్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఒక టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేశామన్నారు. ప్రమాదం జరిగితే అవసరమైతే హెలికాప్టర్‌లో హాస్పిటల్‌కు తరలిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.

# జగన్‌కు నాగరికత తెలియదు...

(మొదటిపేజీ తరువాత)

మంచిదని హితవు పలికారు. దేశ రాజధాని ఢిల్లీ సహా ప్రధాన నగరాలు ఎక్కువగా నదీ తీరాల వెంబడి ఉండబట్టే అభివృద్ధి చెందాయని తెలిపారు. నదులు ఎక్కడ పుడతాయో, నాగరికత ఎక్కడ మొదలైందో జగన్ కి తెలియదని ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. జగన్ కు కనీసం సింధూ నాగరికత గురించి కూడా అవగాహన లేదని మండిపడ్డారు. నదీగర్భానికి, నదీ పరివాహక ప్రాంతానికి తేడా తెలియకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహించారు. దేశ రాజధాని ఢల్లీసహా ప్రధాన నగరాలు నదీతీరాల వెంబడి ఉన్నందునే అభివృద్ధి చెందాయని అన్నారు. అంతేకాదు లండన్ సహా ప్రపంచంలోని ప్రముఖ నగరాలు నదీ పరివాహక ప్రాంతంలోనే ఉన్నట్లు చెప్పుకొచ్చారు. ప్రజలు బుద్ధి చెప్పినా.. రాజధానిపై ఇప్పటికీ విషం చిమ్ముతూనే ఉన్నారని జగన్ పై నిప్పులు చెరిగారు చంద్రబాబు. లండన్ సహా ప్రపంచంలోని ప్రముఖ నగరాలూ నదీతీర ప్రాంతాల్లోనే ఉన్నాయని వివరించారు. నదీ గర్భానికి.. నదీ పరివాహక ప్రాంతానికి తేడా తెలియకుండా వైకాపా నేతలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ప్రజలు బుద్ధి చెప్పినా రాజధానిపై విషం చిమ్మటం మానట్లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. వచ్చే రెండేళ్లలో రాష్ట్రంలో నీటి కొరత లేకుండా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. నీటిని సద్వినియోగ చేసుకుంటున్నాం కాబట్టే రాయలసీమలో హార్టికల్చర్ అభివృద్ధి చెందిందన్నారు. దేశంలోనే ఉద్యాన రంగంలో మొదటి స్థానంలో ఉన్నాం.. రానున్న పదేళ్లలో ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థానానికి వెళ్తామని పేర్కొన్నారు.ఏపీలో రానున్న రెండేళ్లలో నీటి కొరత లేకుండా ప్రణాళికలు రూపొందించాం. దేశంలోనే ఉద్యానవన రంగంలో అగ్రస్థానంలో ఉన్నాం. రానున్న పదేళ్లలో ప్రపంచంలోనే నెంబర్`1గా నిలుస్తాం. దేశంలో ప్రతి రాష్ట్రం మనల్ని చూసి నేర్చుకునేలా ముందుకు సాగుతాం. నీటి విషయంలో గొడవలకు పోతే నష్టపోయేది తెలుగు ప్రజలే. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు బాగుండాలనుకోవడం తప్పా?. మిగులు జలాలను సద్వినియోగం చేసుకుంటే రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయన్న విషయం ఆయనకి అర్థం కావడం లేదు. రాయలసీమకు నీరు అందించామన డానికి పట్టిసీమే ప్రత్యక్ష ఉదాహరణ. పట్టిసీమ ద్వారా రాయలసీమపై మాకున్న చిత్తశుద్ధిని చాటుకున్నాం. అందుకే ప్రజలు మా పాలన కోరుకున్నారు. పట్టిసీమ వల్లే రాయలసీమలో ఉద్యానరంగం అభివృద్ధి పూర్తి చేయకుండా 2020లోనే నిలిపివేశారు. రాయలసీమ లిఫ్ట్ పేరుతో స్వార్థ రాజకీయాలు చేస్తున్నారు. కేవలం మట్టి పనులు చేసి రూ.900 కోట్లు బిల్లులు క్లయిమ్ చేసుకున్నారంటే ఆ ప్రభుత్వంలో దోపిడి ఏ విధంగా జరిగిందన్న విషయం ప్రజలు గమనించారు. రాయలసీమను రత్నాల సీమగా మార్చే సత్తా మాకుంది. తెలంగాణతో మాకు ఉన్న సమస్యలు పరిష్కరించుకుంటాం. రాజకీయాల కోసం సెంటిమెంట్లు రెచ్చగొట్టం' అని సీఎం చంద్రబాబు చెప్పారు.



# వైద్యులు బిజీగా ఉన్నా...
# పేదలను విస్మరించరాదు

**కాకినాడ,జనవరి10:**

వైద్యులు ఎంత బిజీగా ఉన్నప్పటికీ, కనీసం నెలలో ఒక్క రోజైనా గ్రామీణ, గిరిజన ప్రాంతాలకు వెళ్లి నిరుపేదలకు సేవ అందించాలని వైద్య విద్యార్థుల నుద్దేశించి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కోరారు. వైద్య వృత్తి కేవలం ఒక ఉద్యోగం కాదని, అది మానవత్వంతో కూడిన దైవ కార్యమని పవన్ అన్నారు. పవన్ కల్యాణ్ శనివారం కాకినాడలో రంగరాయ మెడికల్ కాలేజ్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొని పలు కీలక వ్యాఖ్యలు చేశారు. పూర్వ విద్యార్థులు రూ.10.11కోట్లతో నూతన భవనాన్ని నిర్మించడానికి ముందుకు రావడం ఎంతో అభినందించాల్సిన విషయం అన్నారు. ప్రతి కళాశాల పూర్వ విద్యార్థులు ఇలా ఆలోచిస్తే ఏ కళాశాలా ప్రైవేటు పరం కాదని, యువతలో విశాల దృక్పథం రావాలని ఆకాంక్షించారు డిప్యూటీ సీఎం పవన్. విద్యావంతులు కులమతాలకు అతీతంగా సమాజం గురించి ఆలోచించాలని, ఇరుకు మనస్తత్వాలు అభివృద్ధికి ఆకటంగా మారుతాయని పవన్ కల్యాణ్ అన్నారు. అరకు ప్రాంతంలో సికిల్ సెల్ అనీమియా బాధితుల కోసం దాతల సహకారంతో బ్లడ్ బ్యాంక్ నిర్మిస్తున్నామని వెల్లడిరచారు.ఇదే సందర్భంగా రాంకోసలో ఆధునికీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వైద్యులతో పవన్ ముఖాముఖి నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందించాలని కోరారు. వైద్య నిపుణులు తమ సేవలు విస్తరించాలని సూచించారు. విద్యావంతులు కులమతాలకు అతీతంగా ఆలోచించాలని డిప్యూటీ సీఎం కోరారు. కళాశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ఎంతో కృషి చేస్తున్నారంటూ పవన్ ప్రశంసించారు. వైద్యులు మానవతాదృక్పథంతో ప్రజా సేవ చేయాలని సూచించారు. డాక్టర్లు.. ఎంత బిజీగా ఉన్నా నెలలో ఒకసారైనా గిరిజన ప్రాంతాలకు వెళ్లాలన్నారు. కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని గొల్లప్రోలు హౌసింగ్ కాలనీ వద్ద నూతనంగా నిర్మించిన బ్రిడ్జిని శనివారం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పరిశీలించారు. సుద్దగడ్డ కాలువపై నిర్మించిన వంతెన పనుల నాణ్యతను పరిశీలించి.. అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. సుద్దగడ్డ కాలువపై పవన్ ఆదేశాలతో రూ.3.05 కోట్ల అంచనా వ్యయంతో రోడ్లు భవనాల శాఖ ఈ వంతెన నిర్మించింది. 2024 సెప్టెంబర్‌లో ఉప ముఖ్యమంత్రి పిఠాపురం పర్యటనలో భాగంగా హౌసింగ్ కాలనీ సందర్శనకు వచ్చిన సందర్భంలో వరద ముంపులో ఉంది. పడవపై వెళ్లి కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలువకు వరద వచ్చిన ప్రతిసారి ముంపునకు గురవుతోందని, రాకపోకలకు ఇబ్బంది పడుతున్నామని హౌసింగ్ కాలనీ వాసులు చెప్పారు. ఆ సందర్భంలో కాలువపై బ్రిడ్జి నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఆ మేరకు కార్యాచరణ రూపొందించి హామీ నెరవేర్చారు.

# మహిళా ఐఎఎస్‌పై తప్పుడు కథనాలు తగవు



(మొదటిపేజీ తరువాత)

ఉందా? అని ప్రశ్నించారు. రాముడి పేరును వాడుకునే హక్కు బీజేపీకి ఎక్కడిదని నిలదీశారు. రాజకీయాల్లోకి దేవుడిని లాగడం మంచిది కాదని హితవు పలికారు. ఓట్ల కోసం దేవుడిని వాడుకోవడం సరికాదని చెప్పుకొచ్చారు మహేశ్ కుమార్ గౌడ్. 'కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణా యువతకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో బీఆర్ఎస్ నేతలు శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. మేం రెండేళ్లలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చామో శ్వేతపత్రం విడుదల చేస్తాం. కేసీఆర్ ఫాంహౌస్‌కే పరిమితమయ్యారు. కవిత వ్యవహారంతో కేటీఆర్, హరీశ్‌రావు బాధపడుతున్నారు. కేసీఆర్ కుటుంబ అవినీతి బాగోతంపై కవిత నిజాలు చెబుతున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో 90 శాతం స్థానాలు గెలుస్తాం, పంచాయతీ ఎన్నికల్లో 70 శాతం స్థానాలు గెలిచాం. కంటోన్‌మెంట్, జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో గెలిచాం. కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలనే తపన ప్రజల్లో కనిపిస్తోందన్నారు. పేర్లు మార్చడం వల్ల ప్రజలకు వచ్చేదేమీ లేదు. పేర్ల మార్పునకు ముందు ఆయా జిల్లాలకు ఏమేం చేశారో చెప్పాలి. ప్రజల దృష్టి మళ్లించేందుకే పేరు మార్పు అంశాన్ని తెరపైకి తెస్తున్నారు' అని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# మియాపూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్

(మొదటిపేజీ తరువాత)



పత్రాలతో సర్వే నెం.44లోని ప్రభుత్వ భూమిలో ఇప్పటికే ఎకరంన్నర వరకు ఇమ్రాన్ అనే వ్యక్తి కబ్జా చేయగా అతనిపై కేసు నమోదైంది. అలాగే మరో 5 ఎకరాలను కూడా ఆక్రమణల చెర నుంచి హైడ్రా విడిపించింది. మియాపూర్`బాచుపల్లి ప్రధాన రహదారికి సమాంతరంగా చెరువు కట్టపై 200 మీటర్ల మేర మట్టి పోసి ఏర్పాటు చేసిన 18 షెట్టర్లను కూడా హైడ్రా తొలగించింది. ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు పెద్ద ఎత్తున ప్రయత్నాలు జరుగుతున్నాయన్న ఫిర్యాదుపై స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్.. సర్వే నెం.44లోని ప్రభుత్వ భూమిపై విచారణ జరిపించారు. అందులోని అక్రమ రిజిస్ట్రేషన్లపై ఆరా తీశారు. కబ్జాదారుల కన్ను ప్రభుత్వ భూమిపై పడిరదని నిర్ధారించిన హైడ్రా అధికారులు.. సమగ్ర విచారణ జరిపి మక్తా మహబూబ్ పేటలోని ఆ భూమిని స్వాధీనం చేసుకొని చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి బోర్డులు పెట్టారు.

# తెలంగాణలోని ప్రాజెక్టులకు
# ఆర్థిక సాయం చేయండి

(మొదటిపేజీ తరువాత)



నమ్ముతున్నానని భట్టి అన్నారు. 2047 నాటికి దేశాన్ని 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే భారత ప్రభుత్వ లక్ష్యాన్ని అభినందిస్తున్నట్లు వెల్లడిరచారు. ప్రస్తుతం దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5.1 శాతం. మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మేము తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను ఆవిష్కరించాము. దీని ద్వారా తెలంగాణను ప్రస్తుతం ఉన్న 200 బిలియన్ డాలర్ల నుండి 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలని ప్రయత్నిస్తున్నాం. తద్వారా దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. మౌలిక సదుపాయాల కల్పన కోసం తెలంగాణలో పెట్టుబడి రేటును ప్రస్తుత 37 శాతం నుంచి 50 శాతానికి పెంచాల్సి ఉంది. రాష్ట్రాల ద్రవ్య లోటు పరిమితిని ఏడాదికి కనీసం 4 శాతానికి పెంచాలి.రాష్ట్రాలకు ఇస్తున్న 50 ఏళ్ల వడ్డీ లేని రుణాలను గ్రాంట్లుగా మార్చాలని, ఆ సహాయాన్ని రెట్టింపు చేయాలని కోరుతున్నాము. విద్య, ఆరోగ్య రంగాల కోసం సేకరించే వనరులను ఎఫ్‌బిఆర్ఎం పరిమితుల నుంచి మినహాయించాలి. తెలంగాణలో ప్రస్తుతం 1000కి పైగా కులాల వారీగా రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయి. మా ప్రభుత్వం 119 నియోజకవర్గాల్లో ఆధునిక వసతులతో కూడిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తోంది. ఇక్కడ అన్ని వర్గాల పిల్లలు కలిసి చదువుకుంటారు. అనేక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, మెడికల్ కాలేజీలను కూడా ఏర్పాటు చేస్తున్నాము. కేంద్రం తన మొత్తం వ్యయంలో 20 శాతం కంటే ఎక్కువ రాష్ట్ర, ఉమ్మడి జాబితా అంశాలపై ఖర్చు చేస్తోంది. ఇందులో 25 శాతం తగ్గించి, ఆ రూ.2.21 లక్షల కోట్లను నేరుగా రాష్ట్రాలకు బదిలీ చేయాలని సూచిస్తున్నాము. ప్రస్తుతం సెస్‌లు, సర్‌ఛార్జీల వాటా కేంద్ర పన్ను రాబడిలో 20 శాతానికి చేరింది. దీని వల్ల 15వ ఆర్థిక సంఘం 41 శాతం పన్ను బదిలీని సిఫార్సు చేసినప్పటికీ.. రాష్ట్రాలకు కేవలం 30 శాతం మాత్రమే అందుతోంది. దాదాపు రూ1,55,000 కోట్ల సర్ ఛార్జీలను మౌలిక సదుపాయాల నిధికి మళ్లించాలి. లేదా వాటిని ప్రాథమిక పన్ను రేట్లలో కలిపి రాష్ట్రాలకు వాటా ఇవ్వాలి. తెలంగాణలో ప్రాంతీయ రింగ్ రోడ్ ప్రాజెక్టును తక్షణమే మంజూరు చేయాలని కోరుతున్నాము. హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2: దీనికి సంబంధించి త్వరగా నిర్ణయం తీసుకుని అనుమతులు ఇవ్వాలి. హైదరాబాద్‌లో ఐఐఎంఏర్పాటును ప్రకటించాలి. మిగిలిన జిల్లాల్లో కేంద్రీయ, జవహర్ నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేయాలి. పెద్దపల్లి, వరంగల్, ఆదిలాబాద్, కొత్తగూడెంలో విమానాశ్రయాలను మంజూరు చేయాలి.పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించాలి. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కోసం రూ14,100 కోట్లు, రేడియల్ రోడ్ల కోసం రూ45,000 కోట్లు, హైదరాబాద్ మురుగునీటి పారుదల ప్రణాళిక కోసం రూ17,212 కోట్లు కేటాయించాలన్నారు. సహకార సమాఖ్య స్ఫూర్తితో మా అభ్యర్థనలను సానుకూలంగా పరిశీలిస్తారని ఆశిస్తున్నాము.. అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

# మహిళా ఓటర్లకు సర్ ఘాతం!



మహిళలకు ఓటుహక్కు అనేది ఒకనాడు విప్లవాత్మక భావన. ఇప్పుడు అది మహిళల ప్రాథమిక మానవ హక్కుగా పరిగణిస్తున్నారు. భారతీయ సమాజంలో సమస్త రాజకీయ కార్యకలాపాలలో మహిళలు భాగస్వాములుగా ఉన్నారు. స్వతంత్ర భారత సార్వత్రక ఎన్నికల చరిత్రలో 2019 ఎన్నికలు ఒక 'నిశ్శబ్ద విప్లవం'గా పేరుపొందాయి. ఆ సార్వత్రక ఎన్నికలలో ఓటువేసిన వయోజనులలో పురుషుల కంటే మహిళలే అధికంగా ఉన్నారు.
రాజకీయ క్రియాశీలురుగా భారతీయ మహిళలు ముందంజ వేస్తోన్న ప్రస్తుత తరుణంలో ఓటర్ జాబితాల నుంచి మహిళా ఓటర్ల పేర్లను పెద్ద ఎత్తున తొలగించారు, ఇంకా తొలగిస్తున్నారు. ఏమిటీ వైరుధ్యం? వట్టి వైరుధ్యం మాత్రమే కాదు, అది చాలా క్రూర వైరుధ్యం, సందేహం లేదు. 21వ శతాబ్ది మూడో దశకంలో ఇదెలా సంభవించింది? అని భావి చరిత్రకారులు తప్పక నివ్వెరపోతారు. భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) ఇప్పటికే బిహార్‌లో ముగించిన, ప్రస్తుతం 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో అమలుపరుస్తున్న ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)లో ఈ కఠోర వాస్తవం, క్రూర వైరుధ్యం చోటుచేసుకుంటోంది.
రెండో దశ 'సర్'కు సంబంధించి ఉత్తర ప్రదేశ్ మినహా, మిగతా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల గురించిన సమాచారం అందుబాటులో ఉన్నది. మహిళల భాగస్వామ్యంతో దశాబ్దాలుగా ఎన్నికలలో సాధించిన ప్రగతిశీల విజయాలు ఒక్కసారిగా తిరోగమనంలోకి మళ్లాయని ఆ సమాచారం విశదం చేస్తోంది. గత రెండు దశాబ్దాలుగా మహిళా ఓటర్ల నమోదులో గణనీయమైన మెరుగుదల, ఓటుహక్కు వినియోగించుకుంటున్న మహిళల సంఖ్యలో భారీ పెరుగుదల, మహిళా సమస్యలపై రాజకీయ పార్టీలు విశేష శ్రద్ధ చూపడం స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ అద్భుత పురోగతిని పూర్తిగా వెనక్కినెట్టి, మహిళల ఓటింగ్ హక్కుల కోసం మళ్లీ ప్రాథమిక పోరాటం చేయవలసిన అగత్యం 'సర్'తో వాటిల్లనున్నది. భారతీయ మహిళా ఓటింగ్ ప్రభావశీలతకు చారిత్రకంగా రెండు అపకారాలు జరిగాయి, ఇంకా జరుగుతున్నాయి. వాటిలో ఒకటి ఆర్థికవేత్త, సామాజిక తాత్త్వికుడు అమర్త్యసేన్ గుర్తించిన 'తప్పిపోయిన ఆడపిల్ల' దృగ్విషయం. సహజ జనన రేటు ప్రకారం పుట్టవలసిన బాలికల సంఖ్య కంటే పుట్టిన బాలికల వాస్తవ సంఖ్య మధ్య పెద్ద వ్యత్యాసం ఉండడం. రెండోది ఓటుహక్కు ఉన్న మహిళల సంఖ్య చాలా తక్కువగా ఉండడం. ఓటుహక్కుకు అర్హమైన వయస్సు వచ్చిన మహిళలు ఓటర్ జాబితాల్లో ఉండే అవకాశాలు పరిమితంగా ఉండడం. ఇప్పుడు 'సర్' కారణంగా భారతీయ మహిళలకు మూడో అపకారం వాటిల్లుతోంది. ఇప్పటికే ఓటర్ జాబితాలలో ఉన్న మహిళల పేర్లను పెద్ద ఎత్తున తొలగించడం, తొలగించనుండడమే ఈ మూడో అపకారం. పెద్ద ఎత్తున మహిళలు తమ ఓటుహక్కును కోల్పోవడమనేది స్వతంత్ర భారతదేశం ఇంతకు ముందెన్నడూ చూడలేదనడం ఎంతమాత్రం సత్యదూరం కాదు.సంభవించనున్న ఈ క్రూర పరిణామానికి సూచనలు బిహార్ 'సర్'లోనే స్పష్టంగా కనిపించాయి. 'సర్'కు ముందు బిహార్‌లో జెండర్ నిష్పత్తి (జనాభాలో పురుషుల సంఖ్యను స్త్రీల సంఖ్యతో పోల్చడం) ఇలా ఉంది: ప్రతి 1000 మంది పురుషులకు 932 మంది స్త్రీలు మాత్రమే ఉన్నారు. ఓటర్ల జాబితాలో ఈ నిష్పత్తి మరింత తక్కువగా ఉన్నది. ప్రతి 1000 మంది పురుష ఓటర్లకు మహిళా ఓటర్లు 914 మంది మాత్రమే ఉన్నారు. అంటే జనాభాలో తమ వాటా కంటే తక్కువగా ఉన్నారు. జనాభాలో ఉన్న వాటా ఓటర్ల జాబితాలో ప్రతిబింబించి ఉన్నట్టయితే మహిళా ఓటర్ల సంఖ్య 7 లక్షల మేరకు అధికంగా ఉండేది. 'సర్' అనంతరం బిహార్ ఓటర్ల తుది జాబితాలో జెండర్ నిష్పత్తి మరింతగా తగ్గిపోయింది. ప్రతి 1000 మంది పురుష ఓటర్లకు మహిళా ఓటర్లు 890 మంది మాత్రమే ఉన్నారు! మరింత స్పష్టంగా చెప్పాలంటే 'తప్పిపోయిన మహిళా ఓటర్ల' సంఖ్య 7 లక్షల నుంచి 16 లక్షలకు పెరిగింది. బిహార్‌లో ఒక దశాబ్ద కాలంలో జెండర్ నిష్పత్తిలో నమోదైన పెరుగుదల 'సర్'తో తుడిచిపెట్టుకుపోయింది. ఈ తిరోగతి, రాజకీయ భాగస్వామ్యంలో మహిళలు సాధించిన పురోగతి పూర్తిగా నిరర్థకమైపోవడమే కాదూ?
బిహార్‌లో మహిళా ఓటర్ల నమోదులో అవకతవకలు జరిగాయని రెండో దశ 'సర్' సమాచారం ధ్రువీకరిస్తోంది. ఓటర్ల జాబితాలో జెండర్ నిష్పత్తి పడిపోయేందుకు 'సర్' దారితీసిందనేది స్పష్టం. 'సర్' ప్రక్రియ ప్రారంభం కావడానికి ముందు – రెండో దశ ఆరు రాష్ట్రాల ఓటర్ల జాబితాలలో ప్రతి 1000 మంది పురుషులకు సగటున 979 మంది స్త్రీలు ఉన్నారు. వయోజన జనాభాలో మహిళాల వాటా 985. అంటే ఓటర్ల జాబితాలో స్త్రీల సంఖ్య కొంచెం తక్కువగా ఉన్నది. 'సర్' చూపిన ప్రభావం ఏమిటో చూద్దాం. ముసాయిదా ఓటర్ల జాబితాలో జెండర్ నిష్పత్తి 963కు తగ్గిపోయింది. అంటే ప్రతి 1000 మంది పురుష ఓటర్లకు 963 మంది స్త్రీ ఓటర్లు మాత్రమే ఉన్నారు. ఈ నిష్పత్తిని సంఖ్యల్లోకి మార్చితే 'తప్పిపోయిన మహిళా ఓటర్లు' అదనంగా 23 లక్షల మంది ఉన్నారని విశదమవుతుంది. మరింత స్పష్టంగా చెప్పాలంటే 'సర్' తొలగింపులు పురుష, మహిళా ఓటర్ల విషయంలో సమరీతిలో ఉన్నట్టయితే ముసాయిదా ఓటర్ల జాబితాలో మహిళా ఓటర్ల సంఖ్య 23 లక్షల మేరకు అధికంగా ఉండేది.
ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లకు సంబంధించి జెండర్ వారీగా సమాచారం ఇంకా అందుబాటులో లేదు. ఆ రాష్ట్రాల సమాచారాన్ని కూడా పరిగణనలోకి తీసుకుంటే 'తప్పిపోయిన మహిళా ఓటర్ల' సంఖ్య, బహుశా మరింత అధికంగా ఉంటుందనడంలో సందేహం లేదు. ఇవేగాక, రెండో దశ 'సర్' అమలయిన మిగతా రాష్ట్రాలలో తమిళనాడు, కేరళ కూడా ఉన్నాయి. జెండర్ నిష్పత్తి మెరుగ్గా ఉండే రాష్ట్రాలవి. అంతేకాదు, ఈ రెండు రాష్ట్రాలలోనూ ఓటర్ల జాబితాలో మహిళల సంఖ్య పురుషుల కంటే అధికంగా ఉండడం కూడా పరిపాటి. అయినా 'సర్' లెక్కల్లో ఈ రెండు రాష్ట్రాలలోనూ జెండర్ నిష్పత్తి తగ్గుదలకు దారితీసింది! ఆ తగ్గుదల తమిళనాడులో 2 పాయింట్లు (రెండు శాతాల మధ్య వ్యత్యాసం) గాను, కేరళలో 14 పాయింట్లుగాను ఉన్నది. ఇతర రాష్ట్రాలలో పరిస్థితి మరింత ఘోరంగా ఉన్నది. ఆ రాష్ట్రాలు ప్రతి ఒక్కదానిలోను సగటున జెండర్ నిష్పత్తి తగ్గుదల 15 పాయింట్ల కంటే ఎక్కువగా ఉన్నది! మరింత స్పష్టంగా చెప్పాలంటే 'సర్' ప్రక్రియ ఇప్పటికే గుజరాత్‌లో 6 లక్షల మంది మహిళలకు ఓటు హక్కు నిరాకరించింది. రాజస్థాన్, బెంగాల్లో ఓటుహక్కు తొలగింపునకు బాధితులైన మహిళల సంఖ్య అయిదు లక్షల పైచిలుకు చొప్పున ఉన్నది. మధ్యప్రదేశ్‌లో ఇంచుమించు అయిదు లక్షలమంది మహిళలకు ఓటుహక్కును నిరాకరించారు.
బిహార్‌లో వలే ఈ రాష్ట్రాలలో కూడా ఎన్నికలలో మహిళల భాగస్వామ్యం విషయంలో దశాబ్దాలుగా సాధించిన పురోగతిని 'సర్' నిరర్థకం చేసిందని చెప్పక తప్పదు. మధ్యప్రదేశ్‌నే తీసుకోండి. 2009లో ఆ రాష్ట్ర ఓటర్ల జాబితాలో జెండర్ నిష్పత్తి చాలా తక్కువగా ఉండేది. ప్రతి 1000 మంది పురుషులకు 887మంది మహిళలు మాత్రమే ఉండేవారు. ఈసీఐ కృషి కారణంగా ఆ తరువాత జరిగిన ప్రతి (ఓటరల్ జాబితా) సవరణలోనూ జెండర్ నిష్పత్తి పెరుగుతూ వస్తోంది. గత ఏడాది ఆ నిష్పత్తి 950గా ఉన్నది. రాష్ట్ర వయోజన జనాభాలో స్త్రీ-పురుష నిష్పత్తికి అది దాదాపు సరిసమానంగా ఉన్నది.
ఇప్పుడు 'సర్' ముసాయిదా ఓటర్ల జాబితాలో జెండర్ నిష్పత్తి 933కు తగ్గిపోయింది! ఇందులో ఆశ్చర్యపోవల్సిందేమీ అంతగా లేదు. లోపభూయిష్ఠమైన రూపకల్పన కారణంగా 'సర్' మహిళా ఓటర్లకు అననుకూలంగా అమలయింది. ప్రతి ఓటరు కచ్చితమైన గడువులోగా ఫొటోగ్రాఫ్‌తో సహా కొత్త ఎన్యుమరేషన్ ఫామ్‌ను సమర్పించవలసి ఉన్నది. పరిపాలనా ఓటు హక్కు రద్దు అర్హత కలిగిన పౌరులు ఓటు వేయడం కష్టతరం లేదా అసాధ్యం చేసే పద్ధతులను పరిపాలనా ఓటుహక్కు రద్దు అంటారు)కు ఇదొక ప్రామాణిక తార్కాణం. ఈ పద్ధతి మహిళా ఓటర్లకు ప్రతికూలంగా పరిణమించింది. నియమాలు, పద్ధతులు ఇంత స్పష్టంగా ఉన్నా ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)... అమలులో మాత్రం, మహిళా ఓటర్ల ప్రత్యేక సమగ్ర తొలగింపు ప్రక్రియగా ఎలా మారిపోయిందని భావి చరిత్రకారులు తప్పక ఆశ్చర్యపోతారు.

# ప్రభుత్వం చేసిన నిరంతర కృషి

**వెదిరె శ్రీరాం కృష్ణా జలాల ఒప్పందం విషయమై సరిగ్గా కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు జనవరి 2న రాష్ట్ర అసెంబ్లీలో చేసిన అబద్ధాలను, వక్రీకరణలను మక్కికి మక్కీగా పునశ్చరణ చేయడం ఆశ్చర్యం కలిగించింది. తెలంగాణకు 500 టీఎంసీలు రావలసి ఉండగా కేవలం 299 టీఎంసీలు మాత్రమే అడిగి తెలంగాణకు మరణ శాసనం రాశారని ఆరోపించాడు. పైగా 2వ అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో ట్రిబ్యునల్ తీర్పు వచ్చేవరకు బచావత్ ట్రిబ్యునల్ కేటాయింపులే కొనసాగుతాయన్న నిర్ణయాన్ని కేసీఆర్ అంగీకరించారని దారుణమైన ఆరోపణ చేశారు. అపెక్స్ కౌన్సిల్ మినిట్స్‌లోని పొంతన లేని పేరాలను కలిపి చదివి ఎంత వక్రీకరణ చేశారో జనవరి 3న తన్నీరు హరీశ్‌రావు సోదాహరణంగా వివరించి ఉన్నారు. ఆ తర్వాతనే వెదిరె మళ్లీ అదే తరహా వక్రీకరణకు పాల్పడి తన మేధో కుటిలత్వాన్ని ప్రదర్శించుకున్నాడు. ఇప్పుడు కృష్ణాజలాల ఒప్పందాల్లో అసలు వాస్తవాలు ఏమిటి? వారి వక్రీకరణలు ఏమిటి? అన్నవి విశ్లేషిద్దాం.**



కృష్ణాజలాల పంపిణీపై 2015 జూన్‌లో తెలంగాణ వాటాను 299 టీఎంసీలకు పరిమితం చేసి 512 టీఎంసీల నీటిని ఆంధ్రాకు అప్పగించే ఒప్పందం చేసుకోవడం ద్వారా కృష్ణా జలాల్లో కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణకు శాశ్వతంగా నష్టం కలుగజేసిందని దుష్ప్రచారం చేస్తున్నారు. 2015, జూన్ 18, 19 తేదీలలో జరిగిన అంతర్రాష్ట్ర సమావేశపు మినిట్స్‌లో రాసుకున్న అంశాలను పూర్తిగా చదువకుండానే, చదివినా కుట్రపూరితంగా, ఉద్దేశ్యపూరితంగా అబద్ధాలను ప్రచారం చేస్తున్నారనుకోవాలి. వారు సాక్ష్యంగా చూపిస్తున్న సమావేశపు మినిట్స్‌లో నమోదైన వాక్యాలివి. మినిట్స్‌లోని ఈ వాక్యాలను చదివి వారికి తెలంగాణ ప్రభుత్వం శాశ్వతంగా తెలంగాణ నీటి హక్కులను ఆంధ్రాకు ధారాదత్తం చేశారని ఎవరైనా భావిస్తే వారి ఇంగ్లీష్ భాషా పరిజ్ఞానాన్ని శంకించవలకి వస్తుంది. లేదంటే కేవలం రాజకీయ ప్రయోజనాలను ఆశించి దుష్ప్రచారం చేస్తున్నారనుకోవాలి. కృష్ణాజలాల నీటి పంపిణీపై ఒక ఏడాది కోసం తాత్కాలిక చేసుకోవడం జరిగింది తప్ప అది ఒప్పందం కానే కాదు. ఒప్పందానికితేడా తెలియని మేధావులు వీరు.
ఈ సమావేశం జరిగేనాటికే ఏపీ విభజన చట్టం, 2014 ప్రకారం కృష్ణానది యాజమాన్య బోర్డు (కేఆర్‌ఎంబీ) ఏర్పాటైంది. 201516 వాటర్ ఇయర్‌కు నీటి పంపిణీ చేయవలసిన బాధ్యత కృష్ణా బోర్డుదే. అదే విభజన చట్టం ప్రకారం 2014, మే 15న గెజిట్ నోటిఫికేషన్ జారీచేసి బ్రిజేశ్‌కుమార్ (కేడబ్ల్యూడీటీ2) ట్రిబ్యునల్‌కు రెండేండ్ల పాటు పదవీకాలాన్ని పొడిగించింది కేంద్ర ప్రభుత్వం. ట్రిబ్యునల్ విచారణను 2014 జూన్ నెల నుంచే ప్రారంభించింది. ట్రిబ్యునల్ ముందు హాజరుకావాలని తెలంగాణ సహా మూడు పరీవాహక రాష్ట్రాలకు 20.6.2014న నోటీసులు కూడా జారీచేసింది.
దీంతో రెండేండ్లలో తీర్పును వెలువరించే అవకాశం ఉన్నదని అందరిలో ఒక ఆశాభావం కలిగింది. నాటికి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో జలయజ్ఞం కింద ప్రారంభించిన కృష్ణాబేసిన్ ప్రాజెక్టులైన కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్ ఎత్తిపోతల ప్రాజెక్టులు ఇంకా నీటిని వినియోగించుకునే దశకు రాలేదు. అనేక సమస్యల కారణంగా ఉమ్మడి రాష్ట్రంలో అవి పెండింగ్ ప్రాజెక్టులుగానే మిగిలిపోయాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకాగానే కరువుకు, వలసలకు, రైతుల ఆత్మహత్యలకు నిలయంగా మారిన మహబూబ్‌నగర్ జిల్లా ప్రాజెక్టులను పూర్తిచేయడానికి కేసీఆర్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యాన్నిచ్చింది. భూ సేకరణ చేసింది. అటవీ సంబంధిత సమస్యలను పరిష్కరించింది.
రైల్వే, రోడ్డు క్రాసింగ్ సమస్యలను పరిష్కరించింది. నిధులు సమకూర్చింది. 2015 నాటికి ఆ ప్రాజెక్టుల పనులు ఇంకా పురోగతిలో ఉన్నాయి. పైన వివరించిన కారణాల రీత్యా 2015 జూన్ 18, 19 తేదీలలో రెండు రోజుల పాటు జరిగిన అంతర్రాష్ట్ర సమావేశంలో కృష్ణాజలాల నీటి పంపిణీపై ఒక ఏడాది కోసం తాత్కాలిక చేసుకోవడం జరిగిగింది. పైన వివరించినట్టు ఆ మినిట్స్‌లో ట్రిబ్యునల్, కోర్టులు, ఇతర చట్టబద్ధ సంస్థల ముందు తెలంగాణ ప్రయోజనాలకు, నీటి హక్కులకు ఎటువంటి భంగం కలగకుండా ఉండే విధంగా తెలంగాణ ప్రతినిధులు చాలా జాగ్రత్తలు తీసుకున్నారు.
ప్రభుత్వం పెట్టిన ప్రత్యేక శ్రద్ధ వల్ల 2018 నాటికి కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్ ఎత్తిపోతలు పూర్తయి పాక్షికంగా నీటిని వినియోగించుకునే దశకు చేరుకున్నాయి. ఆర్‌డీఎస్ కాలువ కింద ఉన్న 58 వేల ఎకరాల స్థిరీకరణకు తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం కూడా 11 నెలల్లో పూర్తి చేయించింది కేసీఆర్ ప్రభుత్వం. కాబట్టి ఒక ఏడాది కోసం చేసుకున్న సర్దుబాటును వదిలేసి ట్రిబ్యునల్ తీర్పు వచ్చేవరకు కృష్ణా జలాల్లో 50 శాతం నీటిని వినియోగించుకోవడానికి అనుమతి ఇవ్వాలని కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖకు, కృష్ణా యాజమాన్య బోర్డుకు నిరంతరం నివేదిస్తూనే ఉన్నది తెలంగాణ ప్రభుత్వం.
2018, ఫిబ్రవరి 15న రాసిన లేఖతో మొదలైన 50 శాతం నీటి పోరాటం 2023 దాకా కొనసాగింది. ప్రతీ ఏడాది కృష్ణా బోర్డు సమావేశాల్లో తెలంగాణ ప్రతినిధులు ఈ అంశంపై గట్టిగా వాదించారు. అందుకు కృష్ణా బోర్డు సమావేశాల మినిట్స్, ఈ అంశంపై కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖ, కృష్ణాబోర్డుకు రాసిన బోలెడన్ని లేఖలు సాక్ష్యంగా ఉన్నాయి. అయితే బోర్డు చైర్మన్ తన విచక్షణాధికారాలను వినియోగించి 34(తె): 66 (ఆం) నిష్పత్తినే కొనసాగించేవారు. చైర్మన్ ప్రయోగిస్తున్న ఈ విచాక్షణాధికారాన్ని ప్రశ్నిస్తూ అనేక సార్లు కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖకు కూడా లేఖలు రాయడం జరిగింది. కేంద్రం ఈ విషయంలో తీసుకున్న చర్యలు శూన్యం.
2021లో జరిగిన కృష్ణా బోర్డు 14వ సమావేశంలో, 2022లో జరిగిన 16వ సమావేశంలో నాటి ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రజత్ కుమార్ కృష్ణా బేసిన్ పేరామీటర్‌లను దృష్టిలో ఉంచుకొని తెలంగాణకు కృష్ణా జలాల్లో 70.80 శాతం వాటా పొందడానికి అర్హత ఉన్నదని గట్టిగా వాదించారు. కృష్ణా బేసిన్‌లో అప్పటికే వినియోగంలో ఉన్న ఎస్‌ఎల్‌బీసీకి 40 టీఎంసీలు, కల్వకుర్తికి 40 టీఎంసీలు, నెట్టెంపాడుకు 25 టీఎంసీలు మొత్తం 105 టీఎంసీలు అవసరమని, ఈ నీటికి వాడుకోవడానికి అనుమతించాలని పట్టుబట్టారు. ట్రిబ్యునల్ తీర్పు వచ్చేదాకా 811 టీఎంసీలలో 405.5 టీఎంసీలను తెలంగాణ వాడుకుంటుందని బోర్డు చైర్మన్‌కు నివేదించారు. 2023లో జరిగిన బోర్డు 17వ సమావేశంలో కూడా 50 శాతం నీటి వాటా కోసం గట్టిగా వాదించడమే కాదు, బోర్డు చైర్మన్ తన విచక్షణాధికారంతో నీటి పంపిణీ నిష్పత్తిని నిర్ధారించడాన్ని అడ్డుకున్నారు. తెలంగాణ ప్రతినిధులు.
నీటి పంపిణీ నిష్పత్తి లేకుండానే 17వ కృష్ణా బోర్డు సమావేశపు మినిట్స్ జారీ అయ్యాయి. ఇది తెలంగాణ ప్రతినిధి బృందం సాధించిన గొప్ప విజయం. ఈ రకంగా కేసీఆర్ ప్రభుత్వంలో 50 శాతం తాత్కాలిక నీటి వాటా కోసం పోరాటం కొనసాగింది. ప్రస్తుత ప్రభుత్వం వచ్చిన తర్వాత 2024లో జరిగిన 19వ బోర్డు సమావేశం మినిట్స్‌లో మళ్లీ 34(తె): 66 (ఆం) నిష్పత్తి దర్శనం ఇవ్వడం దౌర్భాగ్యం కాదా? కేసీఆర్ ప్రభుత్వం చేసిన ఈ పోరాటాన్ని వెదిరె గుర్తించకపోవడం విచారకరం.
అదే సమయంలో.. అంతర్రాష్ట్ర నదీజల వివాదాల పరిష్కార చట్టం, 1956, సెక్షన్ 3 ప్రకారం కృష్ణా జలాల పునఃపంపిణీ కోసం ట్రిబ్యునల్ వేయమని కేంద్ర ప్రభుత్వాన్ని నిరంతరం కోరుతూనే ఉన్నది కేసీఆర్ ప్రభుత్వం. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన 42 రోజులకే 2014, జూలై 14న సెక్షన్ 3 కింద కృష్ణా జలాల పునఃపంపిణీ అంశాన్ని కృష్ణా ట్రిబ్యునల్ నివేదించాలని కోరడం జరిగింది. ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రధాని మోదీకి, జలవనరుల మంత్రులకు వ్యక్తిగతంగా లేఖలు రాశారు. 2016లో జరిగిన మొదటి అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో కూడా కేసీఆర్ ఈ అంశంపై గట్టిగా వాదించారు. ఆనాటి కేంద్ర జల వనరుల మంత్రి ఉమాభారతి ట్రిబ్యునల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ కూడా ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం లేఖ రాసి ఏడాది గడిచినా కేంద్ర ప్రభుత్వంలో చలనం లేకపోవడంతో న్యాయం కోసం తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. సుప్రీం కోర్టులో కేసు ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వంతో ఈ అంశంపై నిరంతరం సంప్రదింపులు జరిపింది. లేఖలు రాసింది.
విభజన చట్టం సెక్షన్ 89 ప్రకారం బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ విచారణ జరుపుతుండగా మళ్లీ ఈ సెక్షన్ 3 కింద ట్రిబ్యునల్ వేయమని ఎందుకు అడిగారు? అన్నది కీలకమైన ప్రశ్న. దానికి బలమైన కారణం ఉన్నది. విభజన చట్టం సెక్షన్ 89లో ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపులు చేయమని మాత్రమే అందులో ప్రస్తావించడం జరిగింది తప్ప కృష్ణా జలాల పునఃపంపిణీ ప్రస్తావన లేదు. ఇది చట్టం రూపొందించినప్పుడు జరిగిన తప్పిదం. అందులోనే సెక్షన్ 3 కింద పునఃపంపిణీ అంశాన్ని చేర్చి ఉంటే ఈపాటికి తెలంగాణ న్యాయమైన వాటా పొంది ఉండేది. 2013లో యూపీఏ ప్రభుత్వంలో చట్టం రూపకర్తలు ఆంధ్రా అనుకూల చట్టాన్ని తయారుచేశారు. సెక్షన్ 89 కింద విచారణ వల్ల తెలంగాణకు న్యాయం జరగదన్న స్పృహ కేసీఆర్‌కు మొదటినుంచి ఉండింది. కృష్ణా ట్రిబ్యునల్ చైర్మన్ బ్రిజేశ్‌కుమార్ కూడా సెక్షన్ 89 కింద పునః పంపిణీ అనే అంశం తమ విచారణ పరిధిలో లేదని రెండుసార్లు రాత పూర్వకంగా తమ తీర్పుల్లో పేర్కొన్నారు.
ఇదే అభిప్రాయాలను విచారణ సందర్భంగా అనేకసార్లు వెల్లడిచేశారు కూడా. కాబట్టే సెక్షన్ 3 కింద జరిగే విచారణ ద్వారానే రెండు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పునఃపంపిణీ న్యాయబద్ధంగా జరుగుతుందని భావించి నిరంతరం పోరాడింది. 2020, అక్టోబర్ 6న జరిగిన 2వ అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో కేసీఆర్ ఈ అంశంపై గట్టిగా పదే పదే పట్టుబడితే నాటి కేంద్ర జల్‌శక్తి మంత్రి గజేంద్రసింగ్ షెఖావత్ ట్రిబ్యునల్ వేయడానికి అంగీకరించక తప్పలేదు. అయితే తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో వేసిన కేసును వాపస్ తీసుకోవాలని కోరారు. కేంద్ర మంత్రి హామీని పురస్కరించుకొని కేసు విత్‌డ్రా పిటిషన్ వేస్తే సుప్రీంకోర్టు 2021, అక్టోబర్‌లో విత్ డ్రా పిటిషన్ అనుమతించింది.
తదనంతరం రెండేండ్లు గడిచిన తర్వాత అసెంబ్లీ ఎన్నికలకు ముందు 2023 అక్టోబర్‌లో సెక్షన్ 3 కింద అదనపు రెఫరెన్సెస్‌ను బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్‌కు నివేదించింది కేంద్ర ప్రభుత్వం. దీంతో కృష్ణా ట్రిబ్యునల్ కోసం కేసీఆర్ ప్రభుత్వం చేసిన పదేండ్ల పోరాటం ఫలించింది. కేంద్ర ప్రభుత్వం చేసిన ఈ రిఫరెన్సెస్‌ను వ్యతిరేకిస్తూ ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టులో కేసు వేసింది. ఈ కేసు విచారణ జరుగుతున్నది. అయితే ఏపీ కోరిన స్టేను మాత్రం మంజూరు చేయకపోవడం తెలంగాణకు ఒక ఊరట. ట్రిబ్యునల్ కూడా సెక్షన్ 3 కిందనే తొలుత విచారణ చేస్తామని ప్రకటించడం మరొక ఊరట. అదేవిధంగా సెక్షన్ 3 కింద ట్రిబ్యునల్‌లో కొనసాగుతున్న విచారణ తుది దశకు చేరుకున్నది.
తెలంగాణ ప్రభుత్వం సమర్పించిన లో బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ ఉమ్మడి ఏపీ రాష్టానికి కేటాయించిన 1005 టీఎంసీలలో (75 శాతం, 65 శాతం, 50 శాతం నీరు మొత్తం కలిపి) తెలంగాణ రాష్టానికి 763 టీఎంసీల నీటిని కేటాయించాలని ట్రిబ్యునల్‌ను కోరింది. ఇది అసలు వాస్తవమైతే 2వ అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో ట్రిబ్యునల్ తీర్పు వచ్చేవరకు 299: 512 నిష్పత్తిలోనే కృష్ణాజలాల వినియోగం జరగాలని కేసీఆర్ అంగీకరించారని పచ్చి అబద్ధాన్ని ప్రచారం చేస్తున్నారు. 2వ అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వశాఖ అడిషనల్ సెక్రెటరి దేబశ్రీ ముఖర్జీ అన్న మాటలు ఇవి. కేసీఆర్ తన వంతు వచ్చినప్పుడు ఆయన చాలా స్పష్టంగా వ్యక్తం చేసిన అభిప్రాయాలు ఇట్లా నమోదైనాయి.
ప్రాజెక్టులకు కృష్ణా బోర్డు పరిధిని నోటిఫై చేసే విషయంలో కేసీఆర్ తన అభిప్రాయాన్ని ఈ విధంగా వెల్లడించారు. పైన పేర్కొన్న రెండు పేరాల్లో కేసీఆర్ 299: 512 నిష్పత్తిని ట్రిబ్యునల్ తీర్పు వెలువడేదాకా అంగీకరించినట్టు ఉందా? చివరలో సమావేశం తీసుకున్న నిర్ణయాలని పేరా 9.1లో 5 అంశాలుగా నమోదు చేశారు. వీటిలో ఎక్కడా కృష్ణాజలాల పంపిణీకి సంబంధించిన అంశమే చోటుచేసుకోలేదు. అడిషనల్ సెక్రెటరీ దేబశ్రీ ముఖర్జీ అన్న మాటలను కేసీఆర్‌కు ఆపాదించడం శ్రీరాం మేధో కుటిలత్వానికి నిదర్శనం కాదా? రాజకీయ నాయకులు సరే.. మరి ఈయన మేధావి కదా! ఈ రకమైన వక్రీకరణకు పాల్పడవచ్చునా?
కేసీఆర్ ప్రభుత్వం చేసిన నిరంతర కృషి, పోరాట ఫలితమే సెక్షన్ 3 రిఫరెన్స్‌లు. ఇది విస్మరించరాని సత్యం. కేసీఆర్ ప్రభుత్వం ట్రిబ్యునల్ ముందు ఉంచిన డిమాండ్ 763 టీఎంసీలను సాధించడం ఎట్లా? అన్నదే ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం ముందు, తెలంగాణ పౌర సమాజం ముందు ఉన్న అసలైన సవాలు. ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రధాని మోదీకి, జలవనరుల మంత్రులకు వ్యక్తిగతంగా లేఖలు రాశారు. 2016లో జరిగిన మొదటి అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో కూడా కేసీఆర్ ఈ అంశంపై గట్టిగా వాదించారు. ఆనాటి కేంద్ర జల వనరుల మంత్రి ఉమాభారతి ట్రిబ్యునల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ కూడా ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం లేఖ రాసి ఏడాది గడిచినా కేంద్ర ప్రభుత్వంలో చలనం లేకపోవడంతో న్యాయం కోసం తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. సుప్రీం కోర్టులో కేసు ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వంతో ఈ అంశంపై నిరంతరం సంప్రదింపులు జరిపింది. లేఖలు రాసింది.

# జాతుల సార్వభౌమత్వంపై సామ్రాజ్యవాద పంజా

యూరోపియన్ దేశాలు ఉభయ అమెరికా ఖండాలలోని స్వతంత్ర దేశాల వ్యవహారాలలో జోక్యం చేసుకోకూడదని, ఉభయ అమెరికాల్లో కొత్త వలసలకు పూనుకోకూడదని, ఇందుకు ప్రతిగా యూరోపియన్ వలసలలో గానీ, యూరోపియన్ రాజ్యాల అంతర్గత వ్యవహారాలలో గానీ తాము జోక్యం చేసుకోబోమని అమెరికా అయిదవ అధ్యక్షుడు జేమ్స్ మన్రో 1823లో ప్రతిపాదించారు. రెండు శతాబ్దాల అనంతరం అమెరికా 47వ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ జనవరి 2 అర్ధరాత్రి ఆ సుప్రసిద్ధ మన్రో సిద్ధాంతంలోని ప్రతి మౌలిక అంశాన్ని ఉల్లంఘించారు. దక్షిణ అమెరికా ఖండంలోని ఒక సార్వభౌమిక రాజ్యాన్ని దురాక్రమించేందుకు అమెరికా అపార సైనిక శక్తిని ఆయన ఉపయోగించారు. దురాక్రమించిన దేశ అధ్యక్షుడిని బంధించి, న్యూయార్క్‌కు తీసుకువచ్చి నేర విచారణా న్యాయస్థానంలో నిలబెట్టారు. ట్రంప్ తెగువకు ప్రపంచదేశాలు నివ్వెరబోయాయి. ట్రంప్ అమలుపరిచిన కొత్త మన్రో సిద్ధాంతం బుష్-ట్రంప్ సిద్ధాంతంగా పిలిచేందుకు అర్హమైనది. వెనెజువెలా ఉదంతానికి సమాంతర ఘటనగా 1989లో పనామాలో అమెరికా జోక్యాన్ని చెప్పవచ్చు. అమెరికా నాటి అధ్యక్షుడు సీనియర్ జార్జి బుష్ ఆదేశాల మేరకు అమెరికా సైన్యం పనామాపై దండయాత్ర చేసి, పనామా సైన్యాలను ఓడించింది. పనామా అధ్యక్షుడు నోరియేగా తమ రాజధానిలోని వాటికన్ రాయబార కార్యాలయాన్ని శరణుజొచ్చారు. అయితే అంతిమంగా అమెరికా సైన్యానికి లొంగిపోక తప్పలేదు. అమెరికా దురాక్రమణ లక్ష్యం పనామాలో తమకు సానుకూలంగా ఉండే ప్రభుత్వాన్ని నెలకొల్పడమే. ఆ లక్ష్యం నెరవేరింది.
ట్రంప్ ప్రకటనలను నిశితంగా పరిశీలిస్తే వెనెజువెలాలోని అపార చమురు సంపదపై నియంత్రణ సాధించే లక్ష్య పరిపూర్తికి మదురో బాధితుడు అయ్యాడన్నది స్పష్టమవుతున్నది. ప్రపంచంలో మరే దేశంలోనూ లేనంతగా చమురు నిల్వలు వెనెజువెలాలో ఉన్నాయి. తన చమురును ప్రధానంగా చైనాకు ఎగుమతి చేస్తూ ఆ దేశం నుంచి ఆయుధాలు, విదేశీ పెట్టుబడులను వెనెజువెలా దిగుమతి చేసుకొంటున్నది. మరే ఇతర దేశమూ, మరీ ముఖ్యంగా రష్యా, చైనాలు వెనెజువెలా చమురు సంపదను స్వాయత్తం చేసుకోకుండా అడ్డుకునేందుకు అమెరికా కృతనిశ్చయంతో ఉన్నది. ఆ చమురు నిక్షేపాలు పూర్తిగా తన నియంత్రణలో ఉండాలని అమెరికా పట్టుదలతో ఉంది. మదురోను పట్టుకున్న అనంతరం ట్రంప్ విలేఖర్లతో మాట్లాడుతూ, వెనెజువెలాలో చమురును ఉత్పత్తి చేసి, విక్రయించేందుకు అమెరికా కార్పొరేట్ కంపెనీలకు అనుమతినిచ్చినట్టు వెల్లడించారు. నికోలస్ మదురోను పట్టుకునేందుకు ఉద్దేశించిన నాలుగు గంటల 'ఆపరేషన్ అబ్సల్యూట్ రిజాల్వ్' అమెరికా సైనిక దళాల అపూర్వ శక్తి సామర్థ్యాలకు నిలువెత్తు నిదర్శనం. అధునాతన సాంకేతికతల తోడ్పాటుతో పటిష్ఠ ప్రణాళికతో అంతే దక్షతతో దానిని అమలుపరచడం ప్రపంచాన్ని అబ్బురపరిచింది. అర్ధరాత్రిపూట మరొక దేశంలోకి ప్రవేశించి, దేశాధ్యక్షుడిని బంధించి తీసుకురావడమనేది అమెరికా సేనలకు మాత్రమే సాధ్యమయ్యే పని. ప్రపంచ చరిత్రలో ఎప్పుడూ ఏ దేశానికీ లేని మహాశక్తిమంతమైన యుద్ధ యంత్రాంగం అమెరికాకే సొంతం. ఈ సైనికశక్తిని ఉపయోగించుకుని చైనా మినహా, మిగతా ప్రపంచమంతటిపై పెత్తనం చెలాయించడానికి అమెరికా ఆరాటపడడం ఆందోళన కలిగిస్తున్న విషయమే. 'ఆపరేషన్ అబ్సల్యూట్ రిజాల్వ్'కు పూర్వమూ, పిమ్మట భారత్ అనుసరించిన వైఖరి ఏమిటనేది ఎవరికీ పట్టలేదు! ట్రంప్ ఇప్పటికే ఆపరేషన్ సిందూర్ విషయంలోనూ, రష్యా నుంచి చమురు కొనుగోళ్లు కొనసాగిస్తున్న విషయంలోనూ ప్రధాని మోదీని చిన్నబుచ్చే విధంగా పలుమార్లు మాట్లాడారు. ట్రంప్ వైఖరికి భయపడుతున్న కారణంగానే, వెనెజువెలా విషయమై మోదీ సర్కార్ విడుదల చేసిన ప్రకటనలో మదురో అరెస్ట్‌ను ఖండించనే లేదు. అసలు ఆ వ్యవహారంలో అమెరికా ప్రమేయాన్ని గురించి కూడా ప్రస్తావించనే లేదు. 'వెనెజువెలాలో 'ఇటీవలి పరిణామాల గురించి' ప్రస్తావిస్తూ 'అన్ని సమస్యలనూ సంబంధిత వ్యక్తులు చర్చల ద్వారా శాంతియుతంగా పరిష్కరించుకోవాలని' ఆ ప్రకటన సూచించింది. 'ఇండియా ఏమి చెప్పినా అది ఎటువంటి ప్రభావాన్నీ చూపదు' అని భారత మాజీ రాయబారి ఒకరు నిష్కర్షగా వ్యాఖ్యానించడం గమనార్హం.








## సంక్రాంతి సంబరాల్లో ఘనంగా ముగ్గుల పోటీలు

గాజుల రామారం మల్లారెడ్డి నగర్ కాలనీలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా ముగ్గుల పోటీలు ఘనంగా జరిగాయి. ముగ్గులు వేయడానికి మహిళలు పోటీ పడ్డారు. చుట్టు పక్కల కాలనీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని ముగ్గులు వేశారు. మల్లారెడ్డి నగర్ కాలనీ లో మహిళల సందడితో కోలా హలంగా మారింది. ముగ్గుల పోటీలను స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద తిలకించారు. అనంతరం జడ్జీలు ముగ్గులను పరిశీలించి విజేతలను ఎంపిక చేశారు. విజేతలకు టీఎస్పీఎస్సీ మెంబర్ సుమిత్ర దేవి బహుమతులు అందజేశారు. అలాగే మల్లారెడ్డి నగర్ కార్యవర్గ సభ్యులు విజేతలకు బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి సరిత రెండో బహుమతి ప్రవంతి మూడో బహుమతి కృష్ణప్రియ విజేతలుగా నిలిచారు.. అనంతరం సుమిత్ర దినోత్సవ మాట్లాడుతూ మహిళల మహిళల చేతులు గొప్పకళాత్మక చిత్రాలను గీస్తాయని. ఆకాశంలోని చుక్కలను ముగ్గులుగా వేశారని అన్ని రకాల కళాఖండాలను ముగ్గుల రూపంలో అద్భుతంగా వేశారని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి నగర్ చెన్నకేశవ నగర్ యండమూరి దొరక నగర్ శ్రీరాంనగర్ రవి నారాయణ రెడ్డి నగర్ మహాదేవపురం కాలనీల నుండి మహిళలు పెద్ద ఎత్తున ముగ్గుల పోటీలు పాల్గొన్నారు.

- గాజుల రామారం,అక్షరగళం



















## బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ విడుదల

**ఆమనగల్లు, జనవరి 10 (అక్షర గళం):** వెల్దండ మండలం చెర్కూర్ గ్రామంలో వెలసిన శ్రీశ్రీ ఈదమ్మ మాంధాత మాతంగి బ్రహ్మోత్సవాలు ఈనెల 15 నుంచి 17 వరకు జరగనున్నాయి. శనివారం పట్టణ కేంద్రంలో బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ను రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మెన్ గోలీ శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బ్రహ్మోత్సవాల్లో నియోజకవర్గంలోని ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి వారి కృప పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు పత్యానాయక్, చెర్కూర్ గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు, ఉపసర్పంచ్ చేర్క కొండల్, నర్సింహా, రమేష్, సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి, యూత్ వింగ్ అధ్యక్షుడు దేరంగుల వెంకటేష్, కార్యదర్శి వడ్డెమోని శివ కుమార్, సైదులు గౌడ్, నాగిళ్ల జగన్, ఎనుమల్ల రమేష్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ లండం యాదయ్య, కొమ్ము ప్రసాద్, జంతుక కిరణ్ వరికుప్పల గణేష్, వస్పుల రంజిత్, లండం యాదగిరి, శ్రీరాములు, దార యాదయ్య, ముజాహిద్, లలితమ్మ, విమలమ్మ, ఖాజా, అషు, అజ్జు, ఖుర్షీద బేగం, అమృతమ్మ, కళావతి, భారతమ్మ, కృష్ణయ్య, రంజిత్, గణేష్ నాయక్, రాము, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు ప్రమాద బీమా పథకం

(మొదటిపేజీ తరువాత)

రూ. 1.02 కోట్ల ప్రమాద బీమా సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువస్తోంది. ఈ నిర్ణయం వల్ల రాష్ట్రవ్యాప్తంగా సుమారు 5.14 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులకు , వారి కుటుంబాలకు నేరుగా ప్రయోజనం చేకూరనుంది. ఒక ప్రకటనలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఈ కీలక వివరాలను వెల్లడిరచారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ , అభివృద్ధి పథకాలను ప్రతి ఇంటికీ చేరవేసే క్రమంలో రాత్రింబవళ్లు శ్రమిస్తున్న ఉద్యోగులను ప్రభుత్వం తమ కుటుంబ సభ్యులుగా భావిస్తుందని, అందుకే వారి భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ భారీ బీమా పథకాన్ని అమలు చేసేందుకు రాష్ట్రంలోని ప్రముఖ బ్యాంకర్లతో ప్రభుత్వం ఇప్పటికే విస్తృతస్థాయిలో సంప్రదింపులు జరిపిందని, ప్రక్రియ దాదాపు ముగింపు దశకు చేరుకుందని డిప్యూటీ సీఎం వివరించారు. రాష్ట్రం ఎన్ని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా గత



ప్రభుత్వం వదిలివెళ్లిన బకాయిలను సైతం ప్రతి నెలా క్రమం తప్పకుండా దశలవారీగా విడుదల చేస్తున్నామని ఆయన గుర్తు చేశారు. ఉద్యోగుల ప్రయోజనాల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఈ ప్రమాద బీమా పథకమే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. కేవలం నిర్ణయాలు తీసుకోవడమే కాకుండా, వాటిని అమలు చేయడంలో ప్రభుత్వం చూపుతున్న వేగం ఉద్యోగ వర్గాల్లో హర్షాన్ని కలిగిస్తోంది. గతంలోనే సింగరేణి, ట్రాన్స్‌కో, జెన్కో, ఎస్పీడీసీఎల్ , ఎన్పీడీసీఎల్ వంటి కీలక సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు కోటి రూపాయలకు పైగా ప్రమాద బీమాను ప్రభుత్వం విజయవంతంగా అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ చొరవతో ఇప్పటికే సింగరేణిలో పనిచేస్తున్న 38,000 మంది రెగ్యులర్ ఉద్యోగులతో పాటు, విద్యుత్ సంస్థల్లోని 71,387 మంది ఉద్యోగులకు రక్షణ కవచం లభించింది. ఇప్పుడు అదే స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వంలోని అన్ని విభాగాల ఉద్యోగులకు కూడా ఈ 1.02 కోట్ల బీమాను వర్తింపజేయడం ద్వారా దేశంలోనే తెలంగాణను ఒక ఆదర్శ రాష్ట్రంగా నిలుపుతున్నామని భట్టి విక్రమార్క గర్వంగా ప్రకటించారు. ఈ బీమా పథకం ప్రమాదవశాత్తు ఏదైనా అనర్థం జరిగినప్పుడు బాధిత కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తుందని ప్రభుత్వం ఆశిస్తోంది.

## నేడు శ్రీ వేదాద్రి లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొననున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి..

**కల్వకుర్తి, జనవరి 10(అక్షరగళం):**

తలకొండపల్లి మండల పరిధిలోని శ్రీ వేదాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి 12:00 గంటలకు పాల్గొంటారని జరిగే కళ్యాణ మహోత్సవానికి విచ్చేయను ఉన్నారని ఆలయ ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శనివారం మీడియాకు తెలిపారు.



## రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే

**- ఫుడ్ కమిషన్ ఛైర్మెన్ గోలీ శ్రీనివాస్ రెడ్డి**

**ఆమనగల్లు, జనవరి 10 (అక్షర గళం):** కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిందని, రెండేళ్లలోనే ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మెన్ గోలీ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని స్పష్టం చేశారు. శనివారం ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో సమస్యలను తెలుసుకునేందుకు బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు పత్యానాయక్, ఆ వార్డు ఇంచార్జీలు గుజ్జరి గోపి, చాంద్ పాషా, అచ్చయ్య, రమేష్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన బస్తీబాట కార్యక్రమానికి ఫుడ్ కమిషన్ ఛైర్మెన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వార్డులో తిరుగుతూ విద్యుత్ లైట్లు, త్రాగునీరు డ్రైనేజీ, రోడ్లు మౌలిక వసతులపై ప్రజలతో మాట్లాడుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గోలీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజాసంక్షేమమే లక్ష్యంగా గతంలో





చేపట్టిన అభివృద్ధి పనులను గుర్తు చేస్తూ భవిష్యత్తులో కూడా ఆమనగల్లు అభివృద్ధికి కట్టుబడి ఉంటామని తెలిపారు. అనంతరం అసంపూర్తిగా ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్ ను సందర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు కావస్తున్న ఇంతవరకు ఎలాంటి పనులు చేపట్టలేదని ఆయన ఆరోపించారు. మున్సిపల్ అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి, ఎంగలి రఘు, కమటం వెంకటయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురమళ్ళ సుభాష్, మాజీ ఉపసర్పంచ్ గుమ్మకొండ రాజు, యూత్ వింగ్ అధ్యక్షులు దేరంగుల వెంకటేష్, కార్యదర్శి వడ్డెమోని శివ కుమార్, సైదులు గౌడ్, నాగిళ్ల జగన్, ఎనుమల్ల రమేష్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ లండం యాదయ్య, కొమ్ము ప్రసాద్, జంతుక కిరణ్, వరికుప్పల గణేష్, వస్పుల రంజిత్, లండం యాదగిరి, శ్రీరాములు, దార యాదయ్య, ముజాహిద్, లలితమ్మ, విమలమ్మ, ఖాజా, అషు, అజ్జు, ఖుర్షిత బేగం, అమృతమ్మ, కళావతి, భారతమ్మ, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చిన కేంద్ర ప్రభుత్వం..

- పెట్టుబడిదారులకు కోట్ల రూపాయలు ప్రజల సంపద దోచిపెట్టిన మోడీ సర్కార్..
- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్ రాములు.





**కల్వకుర్తి, జనవరి 10(అక్షరగళం):** కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక రైతు వ్యవసాయ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా చేపట్టిన ఉద్యమంలో భాగంగా శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కార్మిక కర్షక పోరు యాత్ర వెల్దండ మండల కేంద్రంలో ప్రారంభించారు.కార్మిక కర్షక పోరుయాత్ర సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకతిన్నావా రాములు ముందుగా వెల్దండ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి యాత్రను ప్రారంభించినారు.అనంతరం కల్వకుర్తి మహబూబ్నగర్ చౌరస్తా లోని అంబేద్కర్ విగ్రహానికి మహబూబ్నగర్ చౌరస్తాలో ప్రసంగిస్తూ బిజెపి ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా కేంద్రంలో అధికారం చేపట్టినప్పటి నుండి ఆదానీ అంబానీ లాంటి బడా పెట్టుబడిదారులకు 16 లక్షల కోట్ల రూపాయలు ప్రజల సంపద దోచిపెట్టిందని అదేవిధంగా కార్మికులకు నష్టం కలిగించే విధంగా 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడులను తీసుకొచ్చి కార్మిక హక్కులను కాలరాస్తుందని అన్నారు. అంతే కాకుండా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని నీరు కారుస్తూ దాని స్థానంలో బీవీ జీ రాంజీ పథకం తీసుకొచ్చి వందరోజుల పనికి వ్యవసాయ కార్మికులను దూరం చేసే చర్య చేపట్టిందని వామపక్షాల పోరాటంతో వచ్చిన గ్రామీణ ఉపాధి హామీ చట్టం భారతదేశంలో గ్రామీణ పేద రైతులు వ్యవసాయ కూలీలకు మేలు చేస్తే బిజెపి ప్రభుత్వం రైతులకు కూలీలకు కార్మికులకు నష్టం కలిగిస్తూ బడా కార్పొరేటు పెట్టుబడిదారులైన ఆదానీ అంబానీలకు దేశ సంపద దోచిపెట్టడానికి పూనుకున్నదని అన్నారు. అదేవిధంగా 2025 విద్యుత్ సవరణ చట్టం తీసుకొచ్చి విద్యుత్ సబ్సిడీలను ప్రజలకు దూరం చేసే విధంగా చేస్తున్నదని కేంద్ర ప్రభుత్వం వెంటనే పాత పద్ధతిలోనే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి గ్యారెంటీ చట్టాన్ని అమలు చేయాలని కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడలు రద్దు చేయాలని అంతే కాకుండా విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 19 వరకు గ్రామ గ్రామాన క్షేత్రస్థాయి వరకు బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని చివరగా 19వ తేదీన నాగర్ కర్నూల్ లో జరిగే బహిరంగ సభను కార్మికులు రైతులు కర్షకులు ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి. నరసింహ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సి. బాలిరెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సి. ఆంజనేయులు అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మాసమ్మ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. శ్రీనివాసులు అమాలి యూనియన్ నాయకులు అంజనేయులు వెంకటేష్ డివైఎఫ్ఐ నాయకులు శ్రీనివాసులు గిరిజన సంఘం జిల్లా నాయకులు లక్పతి, శివ లీల, మెర్లిన్ స్వప్న తిరుపతయ్య యాదయ్య ప్రభాకర్ రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## సంస్కృతీ సంప్రదాయాలు ప్రపంచానికే మార్గదర్శకం

**- పాపిశెట్టి రాము**

**ఆమనగల్లు, జనవరి 10 (అక్షర గళం):** దేశ సంస్కృతీ సంప్రదాయాలు ప్రపంచానికి మార్గదర్శకంగా నిలుస్తుందని ప్రముఖ సంఘ సేవకులు, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు పాపిశెట్టి రాము అన్నారు. తలకొండపల్లి మండలం వెల్జల్ గ్రామంలో వేదాద్రి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు శనివారం పాపిశెట్టి రాము హాజరై ప్రత్యేక పూజలు చేశారు. స్వామీ ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. శృతిలాయ కల్చరర్ అకాడమీ ఆధ్వర్యంలో చేపట్టిన సాంస్కృతిక నృత్యాలను ఆయన తిలకించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాపిశెట్టి రాము మాట్లాడుతూ.. భారతదేశం విభిన్న భాషలు, మతాలు, సంస్కృతి సాంప్రదాయాలతో కలగలుపుగా నిలుస్తుందని, ఇంత గొప్ప సంస్కృతి సాంప్రదాయాలు గలది భారతదేశం అని అన్నారు. ఆధునిక కాలములో సంస్కృతి సాంప్రదాయాలు రోజురోజుకు మరుగున పడిపోతుందని అయితే వీటిని పునరుద్ధరించి పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శ్రీనివాసమూర్తి, మాజీ జడ్పీటీసీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్, శృతిలాయ కల్చరర్ అకాడమీ దార్ల చిత్తరంజన్ దాస్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ముగ్గుల పోటీలలో ధమాకా..

**ఉప్పల వెంకటేష్ సంక్రాంతి కానుక..**

**కల్వకుర్తి, జనవరి 10(అక్షరగళం):** కల్వకుర్తి నియోజకవర్గం పరిధిలోని అన్ని గ్రామాలలో కల్వకుర్తి ఆమనగల్ మున్సిపాలిటీలలో ఈ నెల 14న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ జన్మదిన సందర్భంగా మహిళలకు సంక్రాంతి సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నామని బిఆర్ఎస్ నాయకులు దారమోని గణేష్ ఆదివారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముగ్గుల పోటీలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కల్వకుర్తి మున్సిపాలిటీ ఆమనగల్ ముగ్గుల పోటీలలో పాల్గొనే మహిళలకు మొదటి బహుమతి 5 మందికి మహిళలకు 3000/ మరియు 5 పట్టుచీరలు, రెండవ బహుమతి 5మంది మహిళలకు 2000/ తో 5 పట్టుచీరలు ఇస్తామని ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్క ముగ్గుకు సంక్రాంతి కానుకగా చీర బహుమతి ఇస్తామని తెలిపారు. అదేవిధంగా గ్రామాలు తండాలలో ముగ్గుల పోటీలలో పాల్గొనే మహిళలకు మొదటి బహుమతి మూడు వేల రూపాయలు ఒక పట్టు చీర బహుమతి రెండవ బహుమతి 2000 రూపాయలు ఒక పట్టుచీర ఉచితంగా ఇస్తామన్నారు. పాల్గొన్న ముగ్గులలో బెస్ట్ ఐదు మందికి ఐదు పట్టుచీరలు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. నిబంధనల ప్రకారం ఎవరి రంగులు వారివే అని సంక్రాంతి పండుగ సాంప్రదాయంగా ఉండేలా ముగ్గుకు ఒకరు మాత్రమే ఉండాలి. ముగ్గుల పోటీలు కల్వకుర్తి పట్టణంలోని సిల్వర్ జూబ్లీ క్లబ్ పక్కన మీ యాడ్స్ ఆఫీస్ ముందు 16/01/26 బుధవారం ఉదయం ప్రారంభమవుతాయని తెలిపారు. మరింత సమాచారం కోసం ఫోన్ నెంబర్లు 9848683362 ,9441059358 లకు సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సుశీల, వంశీ, వెంకటేష్, రాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలకు ఏర్పాట్లు



**ఆమనగల్లు, జనవరి 10 (అక్షర గళం):** వచ్చే నెలలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలకు అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీకి జరగబోయే రెండవ సాధారణ ఎన్నికలకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కౌంటింగ్ సెంటర్ ఏర్పాటు చేయనున్న బ్రిలియంట్ పాఠశాలను మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్ పరిశీలించారు. అయన పాఠశాల ప్రిన్సిపల్ వెంకన్న, ఇంచార్జీ మేనేజర్ ఆంజనేయులు, సిబ్బంది రామకృష్ణ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలోనే ఆమనగల్లు మున్సిపాలిటీ అభివృద్ధి

**- సీనియర్ నాయకులు అవ్వారి శివలింగం**



**ఆమనగల్లు, జనవరి 10 (అక్షర గళం):** ఆమనగల్లు మున్సిపాలిటీ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అవ్వారి శివలింగం అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆదరించి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో టియుఎఫ్ఐడిసి నిధుల ద్వారా చేపట్టి సీసీ రోడ్డు నిర్మాణం పనులను శనివారం ఆ పార్టీ నాయకులు, కాలనీ వాసులతో కలిసి శివలింగం పనులను ప్రారంభించారు. మున్సిపాలిటీలో జరిగే అభివృద్ధి కార్యక్రమాల్లో పట్టణ ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి ల సహకారంతో ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో అభివృద్ధిలో ప్రగతి కాంతులు పెట్టిస్తామని వారు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి, ఉచిత విద్యుత్తు, మహిళా సంఘాలకు రుణాలు వంటి పథకాలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తారని పేర్కొన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యమని చెప్పారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గుండ్రాతి కుమార్ గౌడ్, ఎండీ గౌస్, తోట శ్రీను, గుద్దేటి శివ, చందు నాయక్, పున్న వెంకటేష్, గజ్జె నర్సింహా, నిరంజన్, బావండ్ల చంద్రయ్య తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు

**మున్సిపల్ కమిషనర్ షైక్ మొహమ్మద్**

**కల్వకుర్తి, జనవరి 10(అక్షరగళం):** కల్వకుర్తి మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కల్వకుర్తి మున్సిపల్ షైక్ మొహమ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 12 నాటికీ ఓటర్ జాబితా సవర్ణ పూర్తి చేయాలని ఆదేశాలు వచ్చినట్లు శనివారం మీడియకు తెలిపారు. 16న పోలింగ్ స్టేషన్లలో వద్ద తుది ఓటర్ జాబితా విడుదల చేస్తామని తెలిపారు. ఓటర్ జాబితా పై వచ్చిన అభ్యంతరాలు పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు.








## భక్తి శ్రద్ధాల నడుమ వేదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

అంగరంగ వైభవంగా కొనసాగుతున్న ఉత్సవాలు.

**కల్వకుర్తి, జనవరి 10(అక్షరగళం):** వెల్జాల్ గ్రామం వేదాద్రి గుట్టపై స్వయంభుగా వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో ఈరోజు రెండవ రోజు ఉదయము గణపతి ప్రార్థన గురు ప్రార్థన మండమ పూజలు అభిషేకములు తదుపరి భక్తుల చేత విశేషంగా నరదృష్టి తులగుటకు శ్రీ మహా సుదర్శన యాగం చేయించడం జరిగింది సమస్త జనులందరూ సుఖసంతోషాలతో తులతూగాలని ఆ వేదాద్రి వాసుని సుదర్శన హోమంతో కోరడం జరిగింది భక్తులందరూ చాలా శ్రద్ధ భక్తులతో చాలా శ్రద్ధసక్తులతో హోమ కార్యక్రమంలో పాల్గొన్నారు భక్తులందరూ పుష్పార్చనలు పాల్గొన్నారు సాయంత్రం 6 గంటలకు బ్రహ్మశ్రీ కాకునూరు సూర్యనారాయణ మూర్తి గారి దివ్య ప్రవచనము గ్రామస్తులంతా భక్తులతో కూడి ఆలకించడం జరిగింది. వేద పండితులు గుడా నరసింహ శాస్త్రి, జి శ్రీనివాసమూర్తి, గ్రామస్తులు, సి .వెంకటరెడ్డి, సిఎల్ శ్రీనివాస్ యాదవ్, ఏ .అంజయ్య గౌడ్ , ఎం .అంబాజీ పి అశోక్ బాబు, కే రవికుమార్, ఏ వెంకటరెడ్డి, వి వెంకటేష్, బి నర్సింలు, అజీజ్, ఎస్ భాస్కర్ పి గోపాలకృష్ణ, ఎస్ విజయ్ కుమార్, ఏం అశోక్, కల్వకోల్ శ్రీనివాసులు, వి మల్లేష్ ఎస్ కృష్ణయ్య, ఎస్ భాస్కర్, పులి జాల విష్ణు, పరిసర గ్రామాల ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.







## నేడు వెల్జాల్ శ్రీశ్రీశ్రీ వేదాద్రి లక్ష్మీనరసింహ కళ్యాణోత్సవంలో పాల్గొననున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఎంపీ మల్లురవి..

**కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి.**

**కల్వకుర్తి, జనవరి 10(అక్షరగళం):** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో కొనసాగుతున్న శ్రీశ్రీశ్రీ వేదాద్రి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం జరగబోయే లక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నావి కన్నులు పార్లమెంట్ సభ్యులు మల్లు రవి 11:30 గంటలకు విచ్చేయనున్నారని తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి శనివారం మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి కోరారు.





## సినీరంగంలో ఆమనగల్లు యువకుడి మార్క్

**- డాన్సర్ గా గుర్తింపు తెచ్చుకున్న దీపక్**

**ఆమనగల్లు, జనవరి 10 (అక్షర గళం):** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని ముర్తుజాపల్లి చెందిన కాలే దీపక్ సినీ ఇండస్ట్రీలో డాన్సర్ గా అవకాశం దక్కించుకొని ఊరి పేరును వెలుగులోకి తీసుకొచ్చారు. చిన్ననాటి నుంచి డాన్స్ పై ప్రత్యేక మక్కువ పెంచుకున్న అతను డాన్స్ పై ఆసక్తితో నిరంతరం సాధన చేస్తూ వచ్చారు. పలు డాన్స్ ప్రోగ్రాంలకు వెళ్లి తన డాన్స్ తో అందరిని ఆకట్టుకుని తన సత్తా చాట్టాడు. డీ" జోడీలో కొరియోగ్రాఫర్ ల వద్ద ప్రత్యేక శిక్షణ తీసుకొని వచ్చిన అవకాశాన్ని అందుపుచ్చుకొని సినీ రంగంలోకి అడుగు పెట్టాడు. మెగాస్టార్ చిరంజీవి, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, యంగ్ టైగర్ ఎన్టీఆర్, మాస్ మహారాజ రవితేజ నటించిన చిత్రాలలో డాన్సర్ గా అవకాశం సాధించాడు. గ్రామస్థాయి నుండి టాలీవుడ్ రంగంలో అడుగుపెట్టడంతో గ్రామస్తులు, పట్టణ ప్రజలు,స్నేహితులు, కుటుంబ సభ్యులు అతని విజయంపై ఆనందం వ్యక్తం చేస్తూ సినీ రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.




## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

**ఆమనగల్లు, జనవరి 10 (అక్షర గళం):** లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ సందడి నరేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా కడ్తాల బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఫాస్ట్ మల్టిపుల్ చైర్మన్ సందడి నరేందర్ రెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ జి చెన్న కిషన్ రెడ్డి తో కలిసి లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ లయన్ డాక్టర్ జి మహేందర్ కుమార్ రెడ్డి కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా గవర్నర్ జి మహేందర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. అంతర్జాతీయ లయన్స్ క్లబ్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మీల్స్ అండ్ వీల్స్ అన్నదాన కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని ఆయన అన్నారు. జిల్లాలోనే 92 క్లబ్ లు ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయని ఆయన తెలిపారు. అన్నదానానికి కేవలం అర్హత ఆకలి మాత్రమేనని, రోడ్డు మార్గాన వెళ్లేవారు గాని బస్టాండ్ లో ఉన్న ప్రయాణికులకు గాని ఈ అన్నదాన ప్రసాదాలు ఎంతో దోహదపడతాయని లయన్స్ క్లబ్ గవర్నర్ జి మహేందర్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ అన్నదాన ప్రసాద కార్యక్రమంలో 450 మందికి అన్నదానం చేసినట్లు పిఆర్ఓ పాషా తెలిపారు. కార్యక్రమంలో జిల్లా క్యాబినెట్ కార్యదర్శి తాళ్ల అంజయ్య, జోన్ చైర్మన్ జూలూరు లింగయ్య, క్లబ్ అధ్యక్షులు లయన్ కే గోవర్ధన్ రెడ్డి, కార్యదర్శి గంప శ్రీను, జిల్లా చైర్మన్లు జూలూరి రమేష్, కసిరెడ్డి రామిరెడ్డి, కండెసత్యం, మాజీ అధ్యక్షులు పసుల లక్ష్మారెడ్డి, క్లబ్ సభ్యులు జాహంగిర్ అలీ, చేకూరి వెంకటేష్, బిచ్చా నాయక్, పిప్పళ్ళ వెంకటేష్, బూదే రాజేందర్, లక్ష్మయ్య, ఉపాధ్యక్షులు ఎంగలి బాలకృష్ణ, గుజ్జరి నరసింహ, కండె సత్యం, గంప వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పురాతన గచ్చిబావి వద్ద సెల్ఫీ దిగి సందడి చేసిన కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, జనవరి 10(అక్షరగళం):** కల్వకుర్తి నియోజకవర్గంలోని అభివృద్ధి కార్యక్రమాలు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పార్టీ ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులతో ఎల్లప్పుడూ అందుబాటులో బిజీ బిజీ గా గడిపే కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శుక్రవారం పట్టణంలో కోట్లాది రూపాయల అభివృద్ధి శంకుస్థాపన కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే కాస్త రిలాక్స్ అయ్యి పురాతన గచ్చుబావి వద్ద సెల్ఫీ ఫోటోలు తీసుకొని సందడి చేశారు. గచ్చు బావి పునరుద్ధరణ ముందు అక్కడికి గచ్చు బావిని సందర్శించిన ఎమ్మెల్యే గచ్చుబావిని సుందరీ కరణగా తీర్చిదిద్దేందుకు పనులు చేపట్టడానికి 10లక్షల నిధులను మంజూరు చేయించారు. ఈ సందర్భంగా యువతతో ఉల్లాసంగా పునరుద్ధరణ పనులలో నిమగ్నమయ్యారు. పునరుద్ధరణ పనులు పూర్తి అయిన తర్వాత ఎమ్మెల్యే సెల్ఫీ ఫోటో తీసుకున్నారు. అంతకుముందు అక్కడే ఆయన ఫోటోలు దిగారు.





## ఐదు లిస్టింగ్‌లు.. భారత్ కోకింగ్ కోల్‌పైనే ఫోకస్!





ప్రైమరీ మార్కెట్‌లో పబ్లిక్ ఇష్యూల సందడి వచ్చే వారమూ కొనసాగనుంది. జనవరి 12 నుంచి 16 మధ్య ఆరు పబ్లిక్ ఇష్యూలు ప్రారంభం కానున్నాయి. ఇందులో అమాగీ మీడియా ల్యాబ్స్ మెయిన్‌బోర్డు కేటగిరీకి చెందినది కాగా.. మిగిలిన ఐదు ఎస్‌ఎంఈ సెగ్మెంట్‌వి. భారత్ కోకింగ్ కోల్ లిమిటెడ్ సహా మరో మూడు కంపెనీలు వచ్చేవారం లిస్టింగ్‌కు సిద్ధమవుతున్నాయి.
క్లౌడ్ ఆధారిత యాడ్ టెక్, మీడియా టెక్నాలజీ కంపెనీ అయిన అమాగీ మీడియా రూ.1789 కోట్ల ఐపీఓ జనవరి 13న ప్రారంభం కానుంది. జనవరి 16న ముగియనుంది. ఐపీఓలో భాగంగా ఒక్కో షేరు ధరల శ్రేణిని రూ.343361గా నిర్ణయించింది. ఈ కంపెనీ షేర్లు బీఎస్ఈ, ఎన్ఎస్ఈలో లిస్ట్ కానున్నాయి. ప్రస్తుతం కంపెనీ గ్రే మార్కెట్ ప్రీమియం 10 శాతంగా ఉంది. ఫ్రెష్ ఇష్యూ ద్వారా కంపెనీ రూ.816 కోట్లు సమీకరిస్తుండగా.. వాటాదారులు 972.6 కోట్ల విలువైన షేర్లను ఆఫర్ ఫర్ సేల్ ద్వారా విక్రయిస్తున్నారు. ఐపీఓ ద్వారా సమీకరించిన నిధులను టెక్నాలజీ, క్లౌడ్ ఇన్‌ఫ్రా, కంపెనీ వృద్ధికి వినియోగించనుంది.
జనవరి 12న నర్మదేశ్ బ్రాస్ ఇండస్ట్రీస్ (షేరు ధర రూ.515), అవానా ఎలక్ట్రోసిస్టమ్స్ (రూ.5659) పబ్లిక్ ఇష్యూల సబ్‌స్క్రిప్షన్ ప్రారంభం కానుంది. జనవరి 13న జీఆర్ఈ రెన్యూ ఎనర్‌టెక్ (రూ.100 105), ఇండో ఎస్‌ఎంసీ (రూ.141149) ఐపీఓకు రానున్నాయి. 14న ఆర్మర్ సెక్యూరిటీ ఇండియా (రూ.5557) ఐపీఓ ప్రారంభం కానుంది.
కోల్ ఇండియా అనుబంధ సంస్థ భారత్ కోకింగ్ కోల్ ఐపీఓకు అనూహ్య స్పందన లభిస్తోంది. శుక్రవారం పబ్లిక్ ఇష్యూ సబ్‌స్క్రిప్షన్ ప్రారంభం కాగా.. ఇన్‌స్టిట్యూషనల్, నాన్ ఇన్‌స్టిట్యూనల్ ఇన్వెస్టర్లలో ఆసక్తి నెలకొన్న వేళ తొలిరోజే 8 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయ్యింది. 13తో సబ్‌స్క్రిప్షన్ ముగుస్తుంది. జనవరి 16న లిస్ట్ కానుంది. ప్రస్తుతం గ్రే మార్కెట్ ప్రీమియం 39 శాతంగా ఉంది. దీంతో ఎంత ప్రీమియంతో లిస్ట్ అవుతుందోనన్న ఆసక్తి నెలకొంది. ఎస్‌ఎంఈ కేటగిరీలో గ్యాబియన్ టెక్నాలజీస్, విక్టరీ ఎలక్ట్రిక్ వెహికల్స్, యజుర్ ఫైబర్స్ లిమిటెడ్ లిస్టింగ్ రానున్నాయి.

## రిలయన్స్ జియో రూ.40,000 కోట్ల ఐపీఓ!


**సంస్థ విలువ రూ.16.20 లక్షల కోట్లు**

**2.5% వాటా విక్రయించే అవకాశం**




దేశంలోనే అతిపెద్ద తొలి పబ్లిక్ ఆఫర్‌కు ముకేశ్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ జియో ప్లాట్‌ఫామ్స్ సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఈ ఏడాదిలోనే తొలి పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ) ద్వారా నిధులు సమీకరించనుందని సంబంధిత వర్గాలు తెలిపాయి. గత నవంబరులో రిలయన్స్ జియో విలువను 180 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.16.20 లక్షల కోట్లు)గా ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ జెఫ్రీస్ అంచనా వేసింది. జియోలో 2.5% వాటా విక్రయించాలన్నది రిలయన్స్ ప్రణాళిక. అంటే ఈ స్వల్ప వాటా విక్రయంతోనే 4 4.5 బిలియన్ డాలర్ల (రూ.36,000 40,500 కోట్ల) వరకు సంస్థ సమీకరించే అవకాశం ఉంది. ఇదే జరిగితే ఇప్పటివరకు మనదేశంలో అతిపెద్ద ఐపీఓగా రిలయన్స్ జియో రికార్డు సృష్టించనుంది. ప్రస్తుతం 50 కోట్ల మందికి పైగా చందాదారులతో దేశంలో అతిపెద్ద టెలికాం ఆపరేటర్‌గా జియో ఉంది. జియో ఐపీఓ కోసం మదుపర్లు ఎప్పటినుంచో ఎదురుచూస్తున్నారు.
గత ఆరేళ్లలో కృత్రిమ మేధ (ఏఐ) వంటి వైవిధ్య విభాగాల్లోకి జియో అడుగుపెట్టింది. కేకేఆర్, జనరల్ అట్లాంటిక్, సిల్వర్ లేక్, అబుదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ వంటి అంతర్జాతీయ పెట్టుబడిదార్ల నుంచి ఈ సంస్థ నిధులు సమీకరించింది కూడా.
రిలయన్స్ జియో ఐపీఓ ముసాయిదాను సిద్ధం చేసేందుకు ప్రముఖ బ్యాంకర్లు మోర్గాన్ స్టాన్లీ, కోటక్ పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. 2026 ప్రథమార్ధంలోనే జియో ఐపీఓ ఉండొచ్చని గత ఆగస్టులో జరిగిన రిలయన్స్ ఏజీఎంలో ముకేశ్ అంబానీ ప్రకటించారు. అయితే మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా ఈ భారీ ఐపీఓ ఉంటుందని సంబంధిత వర్గాలు తెలిపాయి. పెద్ద కంపెనీల ఐపీఓ పరిమాణ నిబంధనలు మారడం కోసం రిలయన్స్ ఎదురుచూస్తోందని వెల్లడించాయి.

## రిపబ్లిక్ డే సేల్‌ను ప్రకటించిన అమెజాన్..




ప్రముఖ ఇకామర్స్ సంస్థ అమెజాన్ కొత్త సేల్‌కు సిద్ధమైంది. ఫ్లిప్‌కార్ట్ ఇటీవలే సేల్ తేదీలను ప్రకటించగా.. ఇప్పుడు అమెజాన్ కూడా 'గ్రేట్ రిపబ్లిక్ డే సేల్ 2026'ను ప్రకటించింది. జనవరి 16న సేల్ ప్రారంభించనుంది. సేల్‌లో భాగంగా ఎస్‌బీఐ క్రెడిట్ కార్డ్, ఈఎంఐ లావాదేవీలపై 10 శాతం డిస్కౌంట్ లభిస్తుందని అమెజాన్ ఓ ప్రకటనలో తెలిపింది. డీల్స్ వివరాలను త్వరలో వెల్లడిస్తామని అమెజాన్ పేర్కొంది. సేల్‌లో భాగంగా స్మార్ట్‌ఫోన్లు, స్మార్ట్‌వాచ్‌లు, ట్యాబ్లెట్లు, ల్యాప్‌టాప్‌లు, పీసీలు, గేమింగ్ కన్సోల్, స్మార్ట్ గ్లాసెస్, వాషింగ్ మెషిన్లు, ప్రొజెక్టర్లు, స్మార్ట్‌టీవీలపై ఆఫర్లు ఉండనున్నాయి. మరోవైపు ఫ్లిప్‌కార్ట్ జనవరి 17న సేల్‌ను ప్రారంభించనుంది. ఫ్లిప్‌కార్ట్ ప్లస్, బ్లాక్ మెంబర్లకు 24 గంటల ముందే యాక్సెస్ లభించనుంది. అంటే ఈ పండగ సీజన్‌లో రెండు అతిపెద్ద ఇకామర్స్ సంస్థల మధ్య మరోసారి పోటీ నెలకొననుంది.

## ప్రపంచ అగ్రగామి 10 వాణిజ్య వాహన సంస్థల్లో అశోక్ లేలాండ్

**దిల్లీ:** ప్రపంచంలోని అగ్రగామి 10 వాణిజ్య వాహన తయారీ సంస్థల్లో ఒకటిగా అశోక్‌లేలాండ్‌ను నిలపాలన్నదే తమ లక్ష్యమని సంస్థ ఛైర్మన్ ధీరజ్ హిందుజా తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లో అశోక్ లేలాండ్ తొలి విద్యుత్ వాహన (ఈవీ) తయారీ కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. 'సంకల్పానికి, కార్యాచరణ తోడైతే ఎలాంటి విజయాన్ని సాధించొచ్చనడానికి ఈ ప్లాంట్ సంకేతమ'ని తెలిపారు. కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి హెచ్ డి కుమార స్వామి సమక్షంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్య నాథ్ ఈ ప్లాంటును ప్రారంభించారు. దీని వార్షిక తయారీ సామర్థ్యం 5,000 వాహనాలు.

# చిన్న స్టాక్ బ్రోకర్లకు ఉపశమనం

సాంకేతిక లోపాల నియమావళిలో సడలింపులు

**దిల్లీ:** తక్కువ పరిమాణంలో క్లయింట్లు ఉండే స్టాక్ బ్రోకర్లకు ఉపశమనం కలిగించే నిర్ణయాన్ని మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ తీసుకుంది. స్టాక్ బ్రోకర్ల ఎలక్ట్రానిక్ ట్రేడింగ్ వ్యవస్థల్లో సాంకేతిక లోపాలు తలెత్తితే, అమలు చేయాల్సిన నియమావళి విషయంలో సడలింపులు ఇచ్చింది. నిబంధనలను సరళతరం చేయడం, జరిమానాలను తగ్గించడం, చిన్న బ్రోకర్లను నిబంధనలను నుంచి మినహాయిస్తూ ఆదేశాలిచ్చింది. సవరించిన నియమావళి కింద, బ్రోకర్ నియంత్రణలో లేని లోపాలకు వారికి ఎటువంటి సంబంధం ఉండదు. నిబంధనలను సరళతరం చేయడం, మార్కెట్ ఇంటర్‌మీడియరీస్‌కు వ్యాపారాన్ని సులభతరం చేసేందుకు సెబీ ఈ నిర్ణయం తీసుకుంది. పరిమిత వ్యాపారం, టెక్నాలజీపై తక్కువ ఆధారపడే చిన్న బ్రోకర్లను నిబంధనల నుంచి మినహాయించడానికి అర్హత ప్రమాణాల్లో మార్పులు చేసినట్లు సెబీ ప్రకటించింది.



60% మందికి ఊరట: స్టాక్‌బ్రోకర్ల ఈ నియమావళి 10,000 కంటే ఎక్కువ మంది నమోదిత క్లయింట్‌లు ఉన్న బ్రోకర్లకు మాత్రమే వర్తిస్తుంది. ఇంతమంది క్లయింట్లను కలిగి ఉండే బ్రోకర్లు దేశం మొత్తంమీద తక్కువగానే ఉంటారు. దీంతో ఈ విధాన నిబంధనల నుంచి 60% మంది బ్రోకర్లకు మినహాయింపు లభించనుంది.
బ్రోకర్‌కు చెందిన ట్రేడింగ్ వ్యవస్థల బయట లోపాలు తలెత్తడం, ట్రేడింగ్‌పై ప్రభావం నేరుగా ప్రభావం చూపనవి లేదా స్వల్ప ప్రభావం వంటి వాటికి మినహాయింపు ఇచ్చారు. ఏదైనా సంఘటన జరిగితే ఎక్స్ఛేంజీలు, క్లయింట్‌లకు బ్రోకర్లు రెండు గంటల్లోగా సమాచారం ఇవ్వాలి. ఎక్స్ఛేంజీలు ఆ సమాచారాన్ని వారి వెబ్‌సైట్‌ల్లో ఉంచుతాయి. బ్రోకర్లు వారి ట్రేడింగ్ యాప్‌లు, వెబ్‌సైట్‌లు, ఎస్ఎంఎస్, ఇమెయిల్, పాప్ అప్ అలెర్ట్‌ల ద్వారా క్లయింట్‌లకు తెలియజేయాలి. ఘటన జరిగిన టీ+1 రోజులోగా ఎక్స్ఛేంజీకి ప్రాథమిక నివేదిక సమర్పించాలి. మరుసటి రోజు సెలవు దినం అయితే పొడిగింపులు లభిస్తాయి. సామూహిక్ ప్రతివేదన్ మంచ్ పోర్టల్ ద్వారా ఘటన జరిగిన 14 రోజుల్లోగా పూర్తి విశ్లేషణ నివేదిక దాఖలు చేయాలి. ఆర్థిక జరిమానాలను కూడా హేతుబద్ధీకరించారు. ఘటన తీవ్రత, ఫ్రీక్వెన్సీ బట్టి నిర్ణయాలు ఉంటాయి. సవరించిన నియమావళి వెంటనే అమల్లోకి వచ్చినట్లు సెబీ వెల్లడించింది. సవరించిన నియమావళి వెంటనే అమల్లోకి వచ్చినట్లు సెబీ వెల్లడించింది.

# సుజుకీ ఇ-యాక్సెస్ ధర రూ.1.88 లక్షలు

సుజుకీ మోటార్‌సైకిల్ ఇండియా తన తొలి విద్యుత్ స్కూటర్‌ను దేశీయ మార్కెట్‌లోకి లాంచ్ చేసింది. తన విజయవంతమైన మోడల్ యాక్సెస్‌ను.. ఎలక్ట్రిక్ వెర్షన్‌లో ఇయాక్సెస్ పేరుతో లాంచ్ చేసింది. కంపెనీ తన గురుగ్రామ్ ప్లాంట్‌లో దీన్ని తయారు చేయనుంది. ఎలక్ట్రిక్ స్కూటర్ల మార్కెట్‌లో బజాజ్ చేతక్, టీవీఎస్ ఐక్యూబ్, ఏథర్ రిజ్తాతో ఇది పోటీ పడనుంది.
సుజుకీ ఇయాక్సెస్‌లో 3.07 kWh లిథియం ఐరన్ పాస్ఫేట్ బ్యాటరీని అమర్చారు. ఇది సింగిల్ ఛార్జ్‌తో 95 కిలోమీటర్ల రేంజ్ ఇస్తుందని కంపెనీ చెబుతోంది. ఈ స్కూటర్‌లో 4.1kW ఎలక్ట్రిక్ మోటార్‌ను అమర్చారు. ఇది 15 Nm పీక్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. పోర్టబుల్ ఛార్జర్‌తో 080 శాతం ఛార్జింగ్‌ను 4 గంటల 30 నిమిషాల్లో ఛార్జ్ చేయొచ్చని కంపెనీ పేర్కొంది. ఫాస్ట్ ఛార్జర్‌తో అయితే పూర్తి బ్యాటరీని ఛార్జ్ చేయడానికి 2 గంటల 12 నిమిషాల సమయం పడుతుందని కంపెనీ వెల్లడించింది. టాప్ స్పీడ్ గంటకు 71 కిలోమీటర్లుగా కంపెనీ పేర్కొంది.
ఒక ఛార్జింగ్‌తో 810 కి.మీ... వోల్వో విద్యుత్తు ఎస్‌యూవీ ఈఎక్స్ 60
ఇందులో పూర్తి డిజిటల్ ఇన్‌స్ట్రుమెంటల్ కన్సోల్ ఉంది. దీంట్లో ఎకో, రైడ్ ఏ, రైడ్ బి




మోడ్‌లు ఉన్నాయి. రీజనరేటివ్ బ్రేకింగ్, రివర్స్ మోడ్ వంటి సదుపాయాలు కూడా ఉన్నాయి. బ్లూటూత్/యాప్ కనెక్టివిటీ ఉన్నాయి. యూఎస్‌బీ ఛార్జింగ్ సదుపాయం కూడా ఉంది. ఎల్ఈడీ లైట్స్ ఇచ్చారు. మొత్తం నాలుగు కలర్ ఆప్షన్లలో లభిస్తోంది. గతేడాది భారత్ మొబిలిటీ ఎక్స్‌పో 2025లో దీన్ని తొలిసారిగా ప్రదర్శించారు. సుజుకీ డీలర్‌షిప్‌లతో పాటు ఫ్లిప్‌కార్ట్‌లో కూడా ఆర్డర్ చేయొచ్చు. ఏడేళ్లు లేదా 80వేల కిలోమీర్ల వరకు వారెంటీ, సుజుకీ కస్టమర్లకు రూ.10వేల వరకు లాయల్టీ బోనస్, ఇతర వినియోగదారులకు రూ.7వేలు వెల్‌కం బోనస్ ఇస్తున్నారు. 5.99 శాతం వడ్డీ రేటుతో ఫైనాన్సింగ్ ఆప్షన్లు కూడా ఉన్నాయి.




## వాల్యూల్యాబ్స్‌లో మెజారిటీ వాటా సీవీసీ క్యాపిటల్ చేతికి?

**హైదరాబాద్:** ఏజెంటిక్ ఏఐ (కృత్రిమ మేధ), డిజిటల్ సేవలను అందించే హైదరాబాద్ సంస్థ వాల్యూల్యాబ్స్‌లో మెజారిటీ వాటాను ఐరోపా కేంద్రంగా కార్యకలాపాలు సాగించే ప్రైవేటు ఈక్విటీ సంస్థ సీవీసీ క్యాపిటల్ పార్ట్‌నర్స్ కొనుగోలు చేయనుందని సమాచారం. ఈ లావాదేవీ విలువ రూ.9,000 10,000 కోట్లు (1 1.25 బి.డాలర్లు)గా ఉండొచ్చని అంచనా. సీవీసీ క్యాపిటల్, వాల్యూల్యాబ్స్ మధ్య చర్చలు తుది దశకు చేరుకున్నాయి. ఇరు సంస్థల మధ్య ఒప్పందం దాదాపుగా కుదిరినట్లు సమాచారం. 1997లో అర్జున్‌రావు స్థాపించిన వాల్యూల్యాబ్స్ అంచెలంచెలుగా వృద్ధి చెందుతూ అంతర్జాతీయ స్థాయికి చేరింది. తాజా ఒప్పందం ప్రకారం వాల్యూల్యాబ్స్ ప్రమోటర్లు 1520% వాటాను తమ వద్దే ఉంచుకోనున్నారు. ఒప్పందం పూర్తయ్యాక కూడా ప్రస్తుత యాజమాన్య బృందమే, సంస్థ కార్యకలాపాలను పర్యవేక్షించనుంది. వాల్యూల్యాబ్స్‌ను దక్కించుకునేందుకు ఈక్యూటీ గ్రూప్, బ్లాక్‌స్టోన్, పీఏజీ వంటి అంతర్జాతీయ ప్రముఖ పెట్టుబడి సంస్థలూ పోటీ పడ్డాయని సమాచారం.

**7,000 మంది ఉద్యోగులు**

వాల్యూల్యాబ్స్‌లో 7,000 మందికి పైగా నిపుణులు పనిచేస్తున్నారని సమాచారం. 300కు పైగా అంతర్జాతీయ క్లయింట్లకు వీరు సేవలు అందిస్తున్నారని కంపెనీ వెబ్‌సైట్ వెల్లడిస్తోంది. ప్రస్తుతం పారిశ్రామిక రంగంలో కృత్రిమ మేధ (ఏఐ), డిజిటల్ సేవల వినియోగం పెరిగింది.

## వొడాఫోన్ ఐడియాకు భారీ ఊరట

**దిల్లీ:** అప్పుల్లో కూరుకుపోయి ఇబ్బందులు పడుతున్న టెలికాం సంస్థ వొడాఫోన్ ఐడియాకు భారీ ఊరట కలిగించే నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకుంది. వచ్చే ఆరేళ్ల పాటు, ఏటా చెల్లించాల్సిన బకాయిలకు రూ.124 కోట్ల పరిమితి విధించింది. 2032 మార్చి నుంచి 2035 మార్చి వరకు, ఏటా రూ.100 కోట్లు చెల్లించాల్సి ఉంటుంది. ఆ మేరకు టెలికాం విభాగం (డాట్) నుంచి సమాచారం అందిందంటూ ఎక్స్ఛేంజీలకు వొడాఫోన్ ఐడియా సమాచారం ఇచ్చింది. అంటే పదేళ్లలో కలిపి రూ.1,144 కోట్లు మాత్రమే ఈ సంస్థ చెల్లించాల్సి ఉంటుంది. సర్దుబాటు చేసిన స్థూల ఆదాయ (ఏజీఆర్) బకాయిల్లో మిగతా మొత్తాన్ని 2036 మార్చి నుంచి, ఆరేళ్ల పాటు సమాన వాయిదాల రూపంలో కట్టాల్సి ఉంటుందనీ అందులో తెలిపింది. కేంద్ర ప్రయోజనాల కోసమే: వొడాఫోన్ ఐడియా బకాయిలను రూ.87,695 కోట్ల వద్ద ఫ్రీజ్ చేస్తూ, వాటిని 203132 నుంచి 204041 మధ్య కట్టొచ్చని పేర్కొంటూ, డిసెంబరు 31న పాక్షిక మారటోరియానికి కేంద్రం అనుమతులిచ్చిన సంగతి తెలిసిందే. ఈ మొత్తాన్ని కూడా ఆడిట్ ఆధారంగా ఒక కమిటీ తిరిగి మదింపు చేస్తుంది. ప్రభుత్వానికి వొడాఫోన్ ఐడియాలో 48.9% వాటా ఉండడం, 20 కోట్ల మంది వినియోగదార్లు, కేంద్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఈ ఊరట చర్యలను ప్రకటించింది. ఈ వార్తల నేపథ్యంలో వొడాఫోన్ ఐడియా షేరు బీఎస్ఈలో ఉదయం ట్రేడింగ్‌లో 9% లాభపడింది. అయితే 5జీ విస్తరణ ప్రణాళికలకు సంస్థ నిధులు ఖర్చు చేయాల్సి ఉందంటూ, విశ్లేషకులు పేర్కొనడంతో, చివరకు 2% నష్టంతో రూ.11.27 వద్ద ముగిసింది.

# పసిడి ఈటీఎఫ్‌లపై మక్కువ

**హైదరాబాద్:** స్టాక్ మార్కెట్లో హెచ్చుతగ్గులు నెలకొనగా, బంగారం ధరేమో అంతకంతకూ పెరుగుతోంది. ఈ నేపథ్యంలోనే మదుపరులు గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ల (గోల్డ్ ఈటీఎఫ్)ల్లో పెట్టుబడులు పెంచుతున్నారు. భారతీయ మ్యూచువల్‌ఫండ్ల సంఘం (యాంఫీ) శుక్రవారం విడుదల చేసిన గణాంకాల ప్రకారం 2025 డిసెంబరులో గోల్డ్ ఈటీఎఫ్‌లలోకి రూ.11,646 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఈ ఫండ్లలోకి నవంబరులో రూ.3,741 కోట్లు, అక్టోబరులో రూ.7,743 కోట్లే రావడం గమనార్హం.
సిప్ పెట్టుబడులు రూ.31,000 కోట్లు: డిసెంబరులో క్రమానుగత పెట్టుబడి విధానం (సిప్) మార్గంలో మ్యూచువల్ ఫండ్లలోకి వచ్చిన మొత్తం పెట్టుబడులు జీవితకాల గరిష్ఠమైన రూ.31,001.67 కోట్లకు చేరాయి. పరిశ్రమ మొత్తం ఆస్తుల్లో సిప్ వాటా 20.7 శాతానికి చేరింది. సిప్ ఖాతాల సంఖ్య 9.78 కోట్లకు చేరువైంది.
సిప్ ద్వారా పెట్టుబడులు పెరిగినా, పరిశ్రమ మొత్తం నిర్వహణలో ఉన్న ఆస్తుల విలువ (ఏయూఎం) డిసెంబరు చివరికి స్వల్పంగా తగ్గి, రూ.80.23 లక్షల కోట్లుగా నమోదైంది. నవంబరులో ఇది




రూ.80.80 లక్షల కోట్లుగా ఉంది. డిసెంబరు త్రైమాసికం ముగింపు కావడం, కార్పొరేట్లు లిక్విడిటీ అవసరాల కోసం డెట్ ఫండ్ల నుంచి నిధులు వెనక్కి తీసుకోవడమే ఇంద]ుకు కారణమని నిపుణులు విశ్లేషిస్తున్నారు. సగటు నిర్వహణ ఆస్తుల విలువ (ఏఏయూఎం) రూ.81.98 లక్షల కోట్లుగా ఉంది. 19.9% వృద్ధి.. యాంఫీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ వెంకట్ చలసాని: మార్కెట్ విలువల మార్పుల వల్ల, ఏయూఎంలో స్వల్ప తగ్గుదల కనిపించిందని యాంఫీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ వెంకట్ చలసాని పేర్కొన్నారు. సిప్ పెట్టుబడులు రూ.31,000 కోట్ల స్థాయికి చేరడం.. చిన్న మదుపరులకు మార్కెట్‌పై ఉన్న నమ్మకాన్ని సూచిస్తోందన్నారు. ఏడాది ప్రాతిపదికన పరిశ్రమ 19.9% వృద్ధిని సాధించిందని వివరించారు. కొత్తగా జతచేరిన 26.40 లక్షలతో కలిపి, మొత్తం ఫోలియోల సంఖ్య 26.12 కోట్లకు చేరింది. ఫ్లెక్సీ క్యాప్ ఫండ్లలోకే నికర పెట్టుబడులు రూ.10,756 కోట్లు వచ్చాయి.

# చివరి 4 బంతుల్లో మ్యాజిక్



**మొదటి మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు బోణీ**

మొదటి మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు బోణీ కొట్టింది. ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌ను 3 వికెట్ల తేడాతో ఓడిరచింది. 155 పరుగులు లక్ష్యాన్ని సాధించేందుకు బరిలోకి దిగిన స్మృతి మంధానా, గ్రేస్ హారిస్ దూకుడుగా ఆడారు. కానీ వరుసగా వికెట్లు పతనంతో ముంబై ఇండియన్స్ పైచేయి సాధించింది. చివరి ఓవర్ వరకు మ్యాచ్ వచ్చింది. ఆఖరి ఓవర్‌లో బెంగళూరు విజయం సాధించాలి అంటే 18 పరుగులు చేయాల్సిన పరిస్థితి వచ్చింది. దీన్ని నదీన్ డి క్లర్క్ సునాయాసంగా కొట్టేసింది. ఆటను పూర్తిగా మార్చేసింది. అయితే, ఇది కేవలం 4 బంతుల కథ కాదు, నదీన్ డి క్లర్క్ మొత్తం మ్యాచ్‌లో బాగా బ్యాటింగ్ చేసి, విజయవంతమైన ఫోర్ కొట్టడానికి ముందు అర్ధ సెంచరీ పూర్తి చేసింది. ఒక వైపు వికెట్లు పడుతున్నా, క్లర్క్ తెలివిగా ఆడుతూ జట్టును లక్ష్యానికి చేరువ చేసింది.రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయానికి 6 బంతుల్లో 18 పరుగులు కావాలి. ప్రేమా రావత్ నాన్ స్ట్రైక్‌లో ఉండగా, నదీన్ డి క్లర్క్ మొదటి 2 బంతుల్లో సింగిల్స్ తీసుకోలేదు. నటాలీ స్కీవర్-బ్రంట్ వేసిన ఈ ఓవర్ మూడో బంతికి ఆమె అద్భుతమైన సిక్స్ కొట్టింది. నాల్గో బంతికి ఫోర్ కొట్టి అర్ధ సెంచరీ పూర్తి చేసింది. నదీన్ ఐదో బంతికి కూడా సిక్స్ కొట్టింది, ఆ తర్వాత  చివరి బంతికి గెలవడానికి 2 పరుగులు కావాలి. ఆమె చివరి బంతికి ఫోర్ కొట్టి గెలిపించింది. ఆమె 44 బంతుల్లో 63 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచింది. ఈ ఇన్నింగ్స్‌లో ఆమె 2 సిక్సర్లు, 7 ఫోర్లు కొట్టింది. గత 3 సీజన్లలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ముంబై ఇండియన్స్‌ను సీజన్ మొదటి మ్యాచ్‌లో ఓడిరచడం ఇదే మొదటిసారి. ణీ పాటిల్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో స్మృతి మంధాన టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. ముంబై మొదట బ్యాటింగ్ చేసి 154 పరుగులు చేసింది.లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో రాయల్ ఛాలెంజర్స్ ఓపెనింగ్ జోడీ (స్మృతి, గ్రేస్ హ్యారీ) 40 పరుగులు జోడిరచారు, కానీ ఈ జోడీ విడిపోయాక Rజదీ వికెట్లు వరుసగా పడిపోయాయి. జట్టు కష్టాల్లో ఉన్నప్పడు నదీన్ ఆదుకుంది. ఈ మ్యాచ్‌లో నదీన్ డి క్లర్క్ (63) అర్ధ సెంచరీతో అదరగొట్టింది. అరుంధతి రెడ్డి (20), ప్రేమా రావత్ (8) చేసిన పరుగులు తక్కువే కానీ వాళ్లు నదీన్‌కు మంచి సహకారం అందించారు.  అందుకే వారి ఇన్నింగ్స్ కూడా జట్టు విజయానికి ఉపయోగపడిందని చెప్పవచ్చు.

## గుజరాత్ జెయింట్స్ శుభారంభం



2026 మహిళల ప్రీమియర్ లీగ్?లో గుజరాత్ జెయింట్స్ శుభారంభం చేసింది. ఈ లీగ్?లో భాగంగా శనివారం నవీ ముంబయి వేదికగా యూపీ వారియర్స్ జట్టుతో జరిగిన మ్యాచ్?లో గుజరాత్ 10 పరుగుల తేడాతో నెగ్గింది. 208 భారీ ఛేదనలో యూపీ ఓవర్లన్నీ ఆడి 8 వికెట్లకు 197 పరుగులకే పరిమితమైంది. లిచీఫీల్డ్ (78 పరుగులు) పోరాడిరది. చివర్లో ఆశ శోభన (27 పరుగులు) మెరుపులు మెరిపించిన ఫలితం లేదు. గుజరాత్ బౌలర్లలో రేణుకా సింగ్ ఠాకూర్, సోఫీ డివైన్, వేర్?హమ్ తలో 2, గార్డ్?నర్, గైక్వాడ్ చెరో 1 వికెట్ పడగొట్టారు.తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 207 పరుగులు చేసింది. గుజరాత్ జెయింట్స్ బ్యాటర్లు ఆరంభం నుంచే యూపీ బౌలర్లపై విరుచుకుపడ్డారు. గుజరాత్ కెప్టెన్ ఆష్లే గార్డ్‌నర్ కేవలం 41 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సర్లతో 65 పరుగులు చేసి జట్టును ముందుండి నడిపించారు. అనుష్క శర్మ అరంగేట్రం మ్యాచ్‌లోనే 30 బంతుల్లో 7 ఫోర్లతో 44 పరుగులు చేసి ఆశ్చర్యపరిచారు. సోఫీ డివైన్ మెరుపు ఆరంభాన్నిస్తూ 20 బంతుల్లోనే 38 పరుగులు జోడిరచారు. చివరిలో జార్జియా వేర్‌హామ్ (27), భారతి ఫుల్‌మాలీ (14) వేగంగా ఆడటంతో గుజరాత్ 200 పరుగుల మార్కును దాటింది. యూపీ బౌలర్లలో సోఫీ ఎక్లెస్టోన్ 2.. షికా పాండే, డాటిన్ చెరో వికెట్ తీశారు. లిచ్‌ఫీల్డ్ కేవలం 40 బంతుల్లో 8 ఫోర్లు, 5 సిక్సర్లతో 78 పరుగులు చేసి పెవిలియన్ చేరారు. కెప్టెన్ మెగ్ లానింగ్ (30), శ్వేతా షెరావత్, ఆశా శోభన రాణించినప్పటికీ.. గుజరాత్ బౌలర్ల కట్టుదిట్టమైన బౌలింగ్‌తో లక్ష్యానికి 11 పరుగుల దూరంలో నిలిచిపోయారు.

## అనుష్క శర్మ విధ్వంసం..

మహిళా క్రికెట్ ప్రపంచంలో ఒక కొత్త స్టార్ ఉదయించింది. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ రెండో మ్యాచ్‌లో యూపీ వారియర్స్‌తో జరిగిన పోరులో గుజరాత్ జెయింట్స్ యువ సంచలనం అనుష్క శర్మ తన బ్యాట్‌తో గర్జించింది. తొలి మ్యాచ్‌లోనే ఏమాత్రం బెదురు లేకుండా ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడిన ఈ 22 ఏళ్ల కుట్టి, స్టేడియాన్ని హోరెత్తించింది. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న యూపీ వారియర్స్ నిర్ణయం తప్పని నిరూపిస్తూ, గుజరాత్ బ్యాటర్లు పరుగుల వరద పారించారు. ముఖ్యంగా అనుష్క శర్మ ఇన్నింగ్స్ ఈ మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచింది. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఈ ఆల్‌రౌండర్, మూడో నంబర్‌లో బ్యాటింగ్‌కు వచ్చి గ్రౌండ్ నలుమూలలా షాట్లు ఆడిరది. కేవలం 30 బంతుల్లోనే 44 పరుగులు సాధించి డెబ్యూ మ్యాచ్‌ను చిరస్మరణీయం చేసుకుంది. ఇందులో ఏకంగా 7 ఫోర్లు ఉన్నాయి. ఆమె స్ట్రైక్ రేట్  146.66గా ఉండటం విశేషం. స్టార్ ప్లేయర్ యాష్ గార్డ్‌నర్‌తో కలిసి మూడో వికెట్‌కు ఏకంగా 103 పరుగుల భాగస్వామ్యాన్ని



నెలకొల్పి, గుజరాత్ జట్టు స్కోరును 200 దాటించడంలో కీలక పాత్ర పోషించింది. అనుష్క మెరుపు ఇన్నింగ్స్ పుణ్యమా అని గుజరాత్ జెయింట్స్ నిర్ణీత ఓవర్లలో 207 పరుగుల భారీ స్కోరు సాధించింది. మెగా వేలంలో అనుష్క శర్మ కోసం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ జెయింట్స్ మధ్య హోరాహోరీ పోరు జరిగింది. చివరికి 45 లక్షల రూపాయలకు గుజరాత్ జెయింట్స్ ఆమెను సొంతం చేసుకుంది. తన బేస్ ప్రైస్ కంటే 4.5 రెట్లు ఎక్కువ ధర పలికిన అనుష్క, తనపై యాజమాన్యం పెట్టుకున్న నమ్మకాన్ని మొదటి మ్యాచ్‌లోనే నిలబెట్టుకుంది. అండర్ 19 లెవల్ నుంచే తన ఆటతీరుతో అందరి దృష్టిని ఆకర్షించిన ఈమె, ఇప్పుడు పెద్దల లీగ్‌లోనూ తన సత్తా చాటుతోంది. అనుష్క శర్మ కేవలం డబ్ల్యూపీఎల్‌లో మాత్రమే కాదు.. దేశవాళీ క్రికెట్‌లోనూ అదరగొడుతోంది. ఇటీవల జరిగిన సీనియర్ మహిళల ఇంటర్ జోనల్ ట్రోఫీలో సెంట్రల్ జోన్ తరపున ఆడి 155 పరుగులు చేయడమే కాకుండా 7 వికెట్లు కూడా పడగొట్టింది. అలాగే సీనియర్ టీ20 ట్రోఫీలో మధ్యప్రదేశ్ తరపున 207 పరుగులు చేసి సెలెక్టర్ల దృష్టిలో పడిరది. బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌లోనూ రాణించగల సామర్థ్యం ఉండటంతో ఆమె భారత మహిళా జట్టులోనూ త్వరలోనే చోటు దక్కించుకునే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## ఇండియాలో బంగ్లాదేశ్ ఆడాల్సిందే

వచ్చే నెలలో ప్రారంభం కానున్న టీ20 ప్రపంచకప్ 2026కు భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి. అయితే బంగ్లాదేశ్ మాత్రం తమ మ్యాచ్‌లను భారత్ నుంచి శ్రీలంకకు తరలించాలని పట్టుబడుతోంది. ఈ వివాదం వెనుక అసలు కథ ఐపీఎల్ వేలంతో మొదలైంది. కోల్‌కతా నైట్ రైడర్స్ రూ.9.20 కోట్లకు కొనుగోలు చేసిన బంగ్లా ఫాస్ట్ బౌలర్ ముస్తాఫిజుర్ రెహమాన్‌ను వదిలేయాలని బీసీసీఐ ఆదేశించింది. పొరుగు దేశంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు, మైనారిటీలపై దాడుల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా తెలిపారు.ముస్తాఫిజుర్‌ను పంపేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన బంగ్లాదేశ్, తమ ఆటగాళ్లకు భారత్‌లో రక్షణ ఉండదని ఆరోపిస్తూ ఐసీసీకి రెండు లేఖలు రాసింది. తమ మ్యాచ్‌లను శ్రీలంకలోని కొలంబోకు మార్చాలని కోరింది. అయితే బెంగళూరులో జరిగిన ఒక సమావేశం తర్వాత బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా మాట్లాడుతూ.. బంగ్లాదేశ్ అభ్యర్థనలో పస లేదని తేల్చి చెప్పారు. ఐసీసీ కూడా బంగ్లాదేశ్‌కు స్పష్టమైన హెచ్చరిక జారీ చేసింది. భారత్‌లో భద్రతాపరమైన ముప్పు ఏమీ లేదని, షెడ్యూల్ ప్రకారం కోల్‌కతా, ముంబైలలో ఆడాల్సిందేనని స్పష్టం చేసింది.బంగ్లాదేశ్ జట్టు కోల్‌కతాలో మూడు, ముంబైలో ఒక మ్యాచ్ ఆడాల్సి ఉంది. ఒకవేళ భద్రత కారణాలు చెబుతూ భారత్‌కు రాకపోతే, ఆ మ్యాచ్ పాయింట్లను ప్రత్యర్థి జట్లకు కేటాయిస్తామని ఐసీసీ హెచ్చరించినట్లు సమాచారం. పాకిస్థాన్ కోసం అమలు చేసిన హైబ్రిడ్ మోడల్ తమకు కూడా వర్తింపజేయాలని బంగ్లాదేశ్ కోరినప్పటికీ, ఐసీసీ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. బీసీసీఐ ఇప్పటికే క్రీడాకారులకు అత్యున్నత స్థాయి భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చింది.బంగ్లాదేశ్ క్రీడా శాఖ సలహాదారు ఆసిఫ్ నజ్రుల్ ఈ విషయంలో చాలా కఠినంగా వ్యవహరిస్తున్నారు. దేశ గౌరవాన్ని పణంగా పెట్టి భారత్‌లో ఆడబోమని ఆయన ప్రకటించారు. మరోవైపు బంగ్లాదేశ్‌లో ఐపీఎల్ ప్రసారాలను కూడా నిషేధించారు. ఈ పరిణామాలు రెండు దేశాల మధ్య క్రికెట్ సంబంధాలను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. ఐసీసీ అధ్యక్షుడు జై షా నేతృత్వంలో ఈ సమస్య ఎలా పరిష్కారం అవుతుందో చూడాలి. ఫిబ్రవరి 7 నుంచి టోర్నీ మొదలుకానుండటంతో, బంగ్లాదేశ్ తన తుది నిర్ణయాన్ని ఈ వారంలోనే ప్రకటించే అవకాశం ఉంది.

## గుజరాత్ జెయింట్స్ బ్యాటర్లు అత్యద్భుతంగా ఆడారు

**యూపీ వారియర్స్ కెప్టెన్ మెగ్ లానింగ్**

ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) 2026లో గుజరాత్ జెయింట్స్‌తో జరిగిన ఉత్కంఠభరిత పోరులో ఓటమి పాలైనప్పటికీ.. యూపీ వారియర్స్ కెప్టెన్ మెగ్ లానింగ్ ఆశాభావం వ్యక్తం చేశారు. మ్యాచ్ అనంతరం ఆమె తన జట్టు ప్రదర్శన, నేర్చుకున్న పాఠాల గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గుజరాత్ జెయింట్స్‌తో జరిగిన హైస్కోరింగ్ మ్యాచ్‌లో యూపీ వారియర్స్ 10 పరుగుల తేడాతో ఓటమిని చవిచూసింది. ఈ ఓటమిపై స్పందిస్తూ కెప్టెన్ మెగ్ లానింగ్ సానుకూల దృక్పథంతో మాట్లాడారు.''ఇది చాలా మంచి గేమ్. మేము గెలుపుతో ఈ సీజన్‌ను ప్రారంభించాలని అనుకున్నాం, కానీ దురదృష్టవశాత్తు ఫలితం మాకు అనుకూలంగా రాలేదు. గుజరాత్ జెయింట్స్ బ్యాటర్లు అత్యద్భుతంగా ఆడారు. వారు మా బౌలర్లపై తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చారు. పిచ్ బ్యాటింగ్‌కు చాలా అనుకూలంగా ఉంది, అందుకే బౌలర్లకు ఇది సవాల్‌గా మారింది'' అని లానింగ్ పేర్కొన్నారు.మా ప్లాన్స్‌ను అమలు చేయడంలో కొన్ని చోట్ల తడబడ్డామని లానింగ్ అంగీకరించారు. ''మేము అనుకున్న విధంగా బౌలింగ్‌ను ఎగ్జిక్యూట్ చేయలేకపోయాం. వికెట్‌కు రెండు వైపులా పరుగులు ఇచ్చేశాం. అయితే మా బౌలింగ్ విభాగంలో అందరికీ ఎప్పుడైనా బౌలింగ్ చేయగల సామర్థ్యం ఉంది, అది మా బలం. సోఫీ ఎక్లెస్టోన్ గురించి ప్రత్యేకంగా చెప్పాలి.. ఆమె తన గేమ్ ప్లాన్‌ను చక్కగా అమలు చేస్తుంది. గతంలో ఆమెకు ప్రత్యర్థిగా ఆడాను, ఇప్పుడు ఆమెతో కలిసి ఆడటం సంతోషంగా ఉంది'' అని ఆమె వెల్లడిరచారు.



## నేటినుండి భారత్ న్యూజిలాండ్ వన్డే సిరీస్

టీ20 ప్రపంచ కప్ ప్రారంభానికి ముందు, భారత క్రికెట్ జట్టు న్యూజిలాండ్‌తో స్వదేశంలో తమ సన్నద్ధతను పరీక్షించుకోనుంది. రెండు జట్ల మధ్య మూడు వన్డేల సిరీస్ జరగనుంది, ఆ తర్వాత మ్యాచ్‌లు ఉంటాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి సీనియర్ ఆటగాళ్లు ఉండటంతో ఈ సిరీస్ ప్రత్యేకంగా మారింది. విజయ్ హజారే ట్రోఫీలో అద్భుతమైన ఫామ్‌ను ప్రదర్శించిన తర్వాత, ఈ స్టార్ ఆటగాళ్లు అంతర్జాతీయ వేదికపై కూడా తమ సత్తా చాటుతారని అభిమానులు ఆశిస్తున్నారు. భారత్, న్యూజిలాండ్ మధ్య తొలి వన్డే జనవరి 11, ఆదివారం నాడు జరగనుంది. ఈ మ్యాచ్ సిరీస్‌ను ప్రారంభిస్తుంది. రెండు జట్లు విజయంతో ప్రారంభించాలని చూస్తున్నాయి. భారత్, న్యూజిలాండ్ మధ్య తొలి వన్డే జనవరి 11, ఆదివారం నాడు జరగనుంది. ఈ మ్యాచ్ సిరీస్‌ను ప్రారంభిస్తుంది. రెండు జట్లు విజయంతో ప్రారంభించాలని చూస్తున్నాయి. మ్యాచ్ భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 1:30 గంటలకు ప్రారంభమవుతుంది. టాస్ అరగంట ముందు అంటే మధ్యాహ్నం 1:00 గంటలకు వేస్తారు. భారత్, న్యూజిలాండ్ మధ్య జరిగే తొలి వన్డే మ్యాచ్‌ను స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో ప్రత్యక్షంగా ప్రసారం చేస్తారు. అభిమానులు స్టార్ స్పోర్ట్స్ 1 ఛానెల్‌లో ఈ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా చూడవచ్చు.  భారత్, న్యూజిలాండ్ మధ్య జరిగిన ఇటీవలి వన్డే మ్యాచ్‌ల గురించి మాట్లాడితే, టీమ్ ఇండియాదే పైచేయిగా ఉంది. గత ఐదు వన్డే మ్యాచ్‌లలో భారత్ అన్ని మ్యాచ్‌లను గెలిచింది, కొన్ని విజయాలు కూడా పెద్ద తేడాతో నమోదయ్యాయి. ఇది భారత జట్టు ఆత్మవిశ్వాసాన్ని ఖచ్చితంగా పెంచుతుంది.

### రెండు జట్ల స్క్వాడ్‌లు

భారత్ జట్టు ఇదే  శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), శ్రేయస్ అయ్యర్ (వైస్‌కెప్టెన్), యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, నితీష్ కుమార్ రెడ్డి, రిషబ్ పంత్, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, కెఎల్ రాహుల్, రోహిత్ శర్మ, వాషింగ్టన్ సుందర్.

న్యూజిలాండ్ టీం మైఖేల్ బ్రాస్‌వెల్ (కెప్టెన్), ఆదిత్య అశోక్, జోష్ క్లార్క్సన్, డెవాన్ కాన్వే, జాక్ ఫౌల్క్స్, మిచెల్ హే, నిక్ కెల్లీ, డారిల్ మిచెల్, హెన్రీ నికోల్స్, జేడెన్ లెనోక్స్, గ్లెన్ ఫిలిప్స్, మైఖేల్ రే, విల్ యంగ్, కైల్ జేమీసన్, క్రిస్టియన్ క్లార్క్.

## కీలక రికార్డ్స్‌పై హిట్ మ్యాన్ కన్ను



2025 ఏడాదిని ఘనంగా ముగించిన టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ కొత్త సంవత్సరంలో బరిలో దిగేందుకు రెడీ అయ్యాడు. మరో రెండు రోజుల్లో ప్రారంభం కానున్న న్యూజిలాండ్ వన్డే సిరీస్?లో హిట్?మ్యాన్ ఆడనున్నాడు. జనవరి 11న వడోదర వేదికగా తొలి మ్యాచ్ జరగనుంది. ఈ నేపథ్యంలో రోహిత్ శర్మ తాజాగా వడోదరకు చేరుకున్నాడు. అయితే కొత్త ఏడాదిలో హిట్?మ్యాన్ పలు రికార్డులు అందుకునే ఛాన్స్ ఉంది. అందులో ఒకట్రెండు ఘనతలు ఈ సిరీస్?లోనే సాధించే అవకాశం ఉంది. రోహిత్ శర్మ ఇప్పటిదాకా 279 వన్డే మ్యాచ్?ల్లో 49.21 సగటుతో 11516 పరుగులు చేశాడు. మరో 484 రన్స్? చేస్తే వన్డేల్లో 12వేల పరుగుల క్లబ్?లో చేరతాడు. దీంతో ఈ మైలురాయి అందుకున్న భారత మూడో క్రికెటర్?గా రోహిత్ అరుదైన ఘనత ఖాతాలో వేసుకుంటాడు. భారత్? నుంచి ఇప్పటిదాకా దిగ్గజం సచిన్ తెందుల్కర్, విరాట్ కోహ్లీ ఇద్దరే వన్డేల్లో ఈ మార్క్ అందుకున్నారు. ఓవరాల్?గా ఏడో బ్యాటర్?గా నిలుస్తాడు.అలాగే మరో 224 పరుగులు చేస్తే, పాకిస్థాన్ మాజీ క్రికెటర్ ఇంజమామ్ ఉల్ హక్ (11739 పరుగులు)ను అధిగమిస్తాడు. ఇంకో 63 పరుగులు చేస్తే సౌతాఫ్రికా దిగ్గజం జాక్ కలీస్ (11579 పరుగులు) ను దాటేస్తాడు. ఈ ఇద్దరినీ ఇదే సిరీస్?లో దాటేసే అవకాశం ఉంది.ఇంటర్నేషనల్ వన్డే కెరీర్?లో హిట్?మ్యాన్ ఇప్పటిదాకా 96సార్లు 50+ స్కోర్లు నమోదు చేశాడు. ఇందులో 33 సెంచరీలు, 61 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అయితే మరో ఆరు 50+ స్కోర్లు నమోదు చేస్తే, వన్డే కెరీర్?లో 100సార్లు 50+ స్కోర్లు చేసిన బ్యాటర్?గా అరుదైన రికార్డు సాధిస్తాడు.వన్డే కెరీర్?లో రోహిత్ శర్మ ఇప్పటిదాకా 355 సిక్స్?లు బాదాడు. ప్రస్తుతం వన్డేల్లో అత్యధిక సిక్స్?లు బాదిన బ్యాటర్?గా రోహిత్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అయితే మరో 45 సిక్స్?లు బాదితే వన్డేల్లో 400 సిక్స్?ల మార్క్ అందుకున్న తొలి క్రికెటర్?గా నిలుస్తాడు.18ఏళ్ల సుదీర్ఘ ఇంటర్నేషనల్ కెరీర్?లో రోహిత్ ఇప్పటిదాకా మూడు ఫార్మాట్లలో కలిపి 50 శతకాలు నమోదు చేశాడు.

## చరిత్ర సృష్టించిన హర్మన్?ప్రీత్

ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హర్మన్?ప్రీత్ కౌర్ చరిత్ర సృష్టించింది. మహిళల ప్రీమియర్ లీగ్ చరిత్రలో అత్యధిక పరుగులు బాదిన భారత క్రికెటర్?గా నిలిచింది. ?తాజాగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్?లో 20 పరుగులు చేసిన హర్మన్ ఈ రికార్డు సాధించింది. ఈ క్రమంలోనే యంగ్ బ్యాటర్ షఫాలీ వర్మను హర్మన్ అధిగమించింది.నవీ ముంబయి వేదికగా ముంబయి ఆర్సీబీ మ్యాచ్?తో ఈ ఎడిషన్ డబ్ల్యూపీఎల్ షురూ అయ్యింది. ఈ మ్యాచ్?లో ముంబయి తొలుత బ్యాటింగ్?కు దిగింది. ఇందులో హర్మన్ దూకుడుగా ఆడే క్రమంలో 20 పరుగులకు పెవిలియన్ చేరింది. అయితే అంతకంటే ముందే 15 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద హర్మన్ ఈ ఘనత అందుకుంది. దీంతో హర్మన్ (871 పరుగులు) డబ్ల్యూపీఎల్?లో అత్యధిక పరుగుల సాధించిన భారత క్రికెటర్?గా నిలిచింది. ఆమె తర్వాత దిల్లీ క్యాపిటల్స్ బ్యాటర్ షఫాలీ వర్మ (865 పరుగులు) రెండో స్థానంలో కొనసాగుతోంది.కాగా, 2023లో డబ్ల్యూపీఎల్ ప్రారంభమైంది. ఇందులో హర్మన్ ఇప్పటిదాకా 28 మ్యాచ్?ల్లో 39.59 సగటుతో 871 పరుగులు చేసింది. ఇందులో 8 హాఫ్ సెంచరీలు నమోదు చేసింది. 95 పరుగులు అత్యధిక స్కోర్?గా ఉంది. అటు షఫాలీ వర్మ 27 మ్యాచ్?ల్లో 36 సగటుతో 865 పరుగులు చేసింది. ఇందులో ఆరు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అయితే ఓవరాల్?గా ఈ టోర్నీలో అత్యధిక పరుగులు చేసిన లిస్ట్?లో నాట్ సీవర్ టాప్?లో ఉంది. ఆమె 30 మ్యాచ్?ల్లో 1031 పరుగులు చేసింది. అలాగే ఈ టోర్నీలో ఇప్పటిదాకా 1000 రన్స్? మార్క్ అందుకున్న ఏకైక క్రికెటర్? కూడా నాట్ సీవరే. ఇదే మ్యాచ్?లో ఆర్సీబీ బౌలర్ లారెన్ బెల్ కూడా అరుదైన ఘనత సాధించింది. బుల్లెట్?లాంటి బంతులతో ప్రత్యర్థిని ఇబ్బంది పెట్టడంలో సక్సెస్ అయ్యింది. ఆమె నాలుగు ఓవర్ల స్పెల్?లో 3.50 ఎకనామీతో 14 పరుగులే ఇచ్చి 1 వికెట్ తీసుకుంది. ఇందులో ఒక మెయిడెన్ కూడా ఉండడం విశేషం. అలాగే తన స్పెల్?లో ఏకంగా 19 బంతులను డాట్ బాల్స్?గా మలిచింది.ఈ క్రమంలోనే లారెల్ అద్భుత ఘతన అందుకుంది. మహిళల ప్రీమియర్ లీగ్ చరిత్రలో ఒక ఇన్నింగ్స్?లో అత్యధిక డాట్ బాల్స్ వేసిన రెండో బౌలర్?గా నిలిచింది. అయితే ఈ రికార్డు షబ్నిమ్ ఇస్మాయిల్ పేరిట ఉంది. ముంబయి ఇండియన్స్ తరపున ఇస్మాయిల్ సింగిల్ ఇన్నింగ్స్?లో 20 బంతులను డాట్ బాల్స్?గా మలిచింది. ఇక మ్యాచ్?విషయానికొస్తే, ఆర్సీబీ ఉత్కంఠ విజయం అందుకుంది. 155 పరుగుల లక్ష్యాన్ని ఆర్సీబీ 7 వికెట్ల నష్టానికి ఓవర్లన్నీ (20) ఆడి అందుకుంది. ముఖ్యంగా ఆఖరి ఓవర్లో 18 పరుగులు చేయాల్సిన దశలో నదైన్ డి క్లెర్క్ (63లి పరుగులు) అద్భుతంగా పోరాడిరది. తొలి రెండు బంతులు డాట్? ఆడినా, ఆ తర్వాత నాలుగు బంతులకు



వరుసగా 6,4,6,4 బాది ఆర్సీబీకి అద్భుతమైన విజయం అందించింది. అంతకుముందు బ్యాటింగ్ చేసిన ముంబయి 20 ఓవర్లలో 1546 స్కోర్ చేసింది. సజీవన్ సజన (45 పరుగులు, 25 బంతుల్లో), నికొలే కేరీ (40 పరుగులు) రాణించారు.



## 12 వస్తోన్న మనశంకరవరప్రసాద్ గారు

టిక్కెట్లు ధరల పెంపునకు సర్కార్ గ్రీన్ సిగ్నల్ 'మన శంకరవరప్రసాద్ గారు' థియేటర్లలో సందడి చేయడానికి సిద్ధమవుతున్నారు. చిరంజీవి కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో స్పెషల్ ప్రీమియర్‌తో పాటు, టికెట్ ధరలు పెంచుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. జనవరి 11న స్పెషల్ ప్రీమియర్‌కు తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ షో టికెట్ ధరను రూ.600గా నిర్ణయించింది. రాత్రి 8 గంటల నుంచి 10 గంటల మధ్య షోను ప్రదర్శించాల్సి ఉంటుంది. జనవరి 12వ తేదీ నుంచి ఏడు రోజుల పాటు సింగిల్ స్క్రీన్‌లో రూ.50 (జీఎస్టీతో కలిపి) మల్టీప్లెక్స్‌లలో రూ.100 (జీఎస్టీతో కలిపి) టికెట్ ధర పెంచుకునే అవకాశం కల్పించింది. ఈ విషయాన్ని తెలుపుతూ జీవో జారీ చేసింది. ఈ చిత్రం టికెట్ ధరలు పెంచుకునేందుకు ఇప్పటికే ఏపీలో గ్రీన్ సిగ్నల్ వచ్చింది. అక్కడ స్పెషల్ ప్రీమియర్ షో టికెట్ ధర రూ.500 కాగా (జీఎస్టీతో కలిపి).. సింగిల్ స్క్రీన్‌లో రూ.100 (జీఎస్టీతో కలిపి) మల్టీప్లెక్స్‌లలో రూ.125 (జీఎస్టీతో కలిపి) టికెట్ ధర పెంచుకునే అవకాశాన్ని ఏపీ ప్రభుత్వం కల్పించింది. చిరంజీవి సరసన నయనతార నటించిన ఈ సినిమాలో వెంకటేశ్ కీలక పాత్రలో కనిపించనున్నారు.

# అమితాబ్‌కూ తప్పని అభిమానుల తాకిడి సూరత్ ఎయిర్‌పోర్టులో తప్పిన ముప్పు



ఇటీవల ఫ్యాన్స్ అత్యుత్సాహంతో సెలబ్రిటీలు ఎంత ఇబ్బంది పడుతున్నారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. నిధి అగర్వాల్, సమంత, విజయ్, తనూజ ఇలా పలువురు ఫ్యాన్స్ వలన చాలా ఇబ్బందికి గురయ్యారు. ఇక ఇప్పుడు ఇదే జాబితాలో అమితాబ్ బచ్చన్ కూడా చేరారు. సూరత్ ఎయిర్ పోర్ట్‌లో ఆయనని చూసేందుకు భారీ ఎత్తున ఫ్యాన్స్ తరలి రాగా, ఆయన తన కారు వద్దకు చేరుకోవడం చాలా కష్టంగా మారింది. అభిమానుల తాకిడి ఒకేసారి ఎక్కువ కావడంతో విమానాశ్రయం ద్వారం వద్ద ఉన్న గ్లాస్ పగిలిపోయింది. ఆ సమయంలో అమితాబ్ కాస్త దూరంగా ఉండడంతో ప్రమాదం నుండి బయటపడ్డారు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఇక ఇదిలా ఉంటే ముంబైలోని తన నివాసం 'జల్సా' వద్ద ప్రతి ఆదివారం అభిమానులను పలకరించడం అమితాబ్ బచ్చన్‌కు ఎన్నేళ్లుగా కొనసాగుతున్న ఒక సంప్రదాయంలా మారింది. అయితే ఇటీవల తన ఇంటి వద్ద కనిపించిన అభిమానుల భారీ సంఖ్య, వారి ఉత్సాహం, నిరంతర నినాదాలు బిగ్ బీని భావోద్వేగానికి గురి చేశాయి. జల్సా బయట చేరిన జనసంద్రం తన కోసం కేరింతలు కొడుతుంటే, ఆ ప్రేమను చూసి తాను ఆశ్చర్యపోయినట్టు అమితాబ్ బచ్చన్ వెల్లడిరచారు. ఈ సందర్భంగా అక్కడి దృశ్యాలను వీడియోల రూపంలో తన బ్లాగ్‌లో పంచుకున్న ఆయన, అభిమానుల అనురాగంపై మనస్ఫూర్తిగా స్పందించారు. తనపై అభిమానులు చూపుతున్న ప్రేమను మాటల్లో వివరించడం కష్టమని చెప్పిన అమితాబ్, ఇంతటి ఆప్యాయత తనకు ఎలా దక్కిందన్నది తనకే ఒక మిస్టరీలా అనిపిస్తోందని పేర్కొన్నారు. తాను చేసిన పనులకన్నా ఎంతో ఎక్కువగా అభిమానులు ప్రేమ చూపిస్తున్నారని, ఆ అనుబంధాన్ని జీవితాంతం మర్చిపోలేనని తన బ్లాగ్‌లో రాసుకొచ్చారు. అభిమానుల ప్రేమ తనను ఎప్పటికప్పుడు వినయంగా ఉండేలా చేస్తుందని కూడా ఆయన అభిప్రాయపడ్డారు. జల్సా వద్ద కనిపించిన జనసంద్రంలో మరో ఆసక్తికర సంఘటన కూడా చోటు చేసుకుంది. ఒక అభిమాని అమితాబ్ కుమారుడు అభిషేక్ బచ్చన్ ఫోటో ఉన్న పోస్టర్‌ను పట్టుకుని, అందులో ఆయన సినిమాలను ప్రశంసిస్తూ వ్యాఖ్యలు చేయడం అమితాబ్ దృష్టిని ఆకర్షించింది. దీనిపై స్పందించిన బిగ్ బీ, తండ్రిగా తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. కొడుకు ఎప్పుడూ గర్వాన్ని, గౌరవాన్ని తీసుకొస్తాడని, అటువంటి క్షణాలను చూడడం నిజంగా అదృష్టంగా భావిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

# నేను డాక్టర్‌ని..సిస్టర్‌ను కాను

టాలీవుడ్ సెన్సేషన్ శ్రీలీల ప్రస్తుతం తన కోలీవుడ్ డెబ్యూ మూవీ 'పరాశక్తి' ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. సుధా కొంగర దర్శకత్వంలో శివకార్తికేయన్ సరసన ఆమె నటించిన ఈ చిత్రం శనివారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఈ చిత్ర ప్రమోషన్స్ కోసం కేరళలోని కొచ్చికి శ్రీలీల వెళ్లగా.. అక్కడ జరిగిన ప్రెస్ మీట్‌లో ఒక ఆసక్తికరమైన ఘటన చోటుచేసుకుంది. సినిమా ప్రమోషన్స్ సందర్భంగా ఒక మలయాళ రిపోర్టర్ శ్రీలీలను ఫ్లర్ట్ చేస్తూ సరదాగా అడిగిన ప్రశ్నలు, దానికి ఆమె ఇచ్చిన క్యూట్ రియాక్షన్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఒక మలయాళ రిపోర్టర్ శ్రీలీలను పలకరిస్తూ మీకు తమిళం వచ్చా అని అడగగా, ఆమె అవును వచ్చు అని సమాధానమిస్తుంది. అనంతరం ఆ రిపోర్టర్ శ్రీలీల అందాన్ని పొగుడుతూ.. మిమ్మల్ని మొదటిసారి నేరుగా చూస్తున్నాను, మీరు చాలా అందంగా ఉన్నారు అని చెప్పడంతో ఆమె ఒక్కసారిగా సిగ్గుపడుతూ నవ్వేశారు. అయితే వెంటనే ఆ రిపోర్టర్ ట్విస్ట్ ఇస్తూ.. మీరు నాకు ఒక సిస్టర్ లాగా అనిపిస్తున్నారు అని అనడంతో, శ్రీలీల తనదైన శైలిలో.. తాను మెడికల్ స్టూడెంట్ అన్న విషయాన్ని గుర్తు చేస్తూ.. నేను డాక్టర్‌ను, సిస్టర్‌ను (నర్సును) కాదు అంటూ చమత్కరించారు. శ్రీలీల ఇచ్చిన ఈ ఫన్నీ కౌంటర్‌తో అక్కడ నవ్వులు పూశాయి. ప్రస్తుతం ఈ క్యూట్ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. నారీనారీ నడుమ మురారీ వీడియో సాంగ్ విడుదల ఇద్దరు భామలతో కలిసి శర్వానంద్ ఈ సంక్రాంతికి సందడి చేయనున్నారు. ఆయన ప్రధానపాత్రలో రామ్ అబ్బరాజు తెరకెక్కించిన చిత్రం 'నారీ నారీ నడుమ మురారి' జనవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా 'ఈ నారీ ఆ నారీ నడుమనే మురారి..' అంటూ సాగే వీడియో సాంగ్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ పాటకు రామజోగయ్య శాస్త్రి లిరిక్స్ అందించగా.. అరవింద్ ఆలపించారు. ఈ సినిమాలో శర్వానంద్‌కు జోడిగా సంయుక్త, సాక్షి వైద్య కనిపించనున్నారు.



## ప్రజల జేబులు కొల్లగొట్టిన రాజాసాబ్

తొలిరోజే 112 కోట్లు వసూళ్లు

రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా, మారుతి దర్శకత్వంలో రూపొందిన హారర్ కామెడీ చిత్రం 'ది రాజా సాబ్' బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టిస్తోంది. ఈ సినిమా మొదటి రోజు వసూళ్లపై చిత్రబృందం తాజాగా స్పందించింది. ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం మొదటి రోజే కలెక్షన్ల సునామీ సృష్టించింది. దీంతో ఈ సినిమా తొలి రోజున ప్రపంచవ్యాప్తంగా రూ. 112 కోట్ల మార్కును దాటేసి సరికొత్త రికార్డులను నెలకొల్పింది. ఈ విషయాన్ని చిత్రబృందం సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించింది. బాహుబలి 2, సాహో, ఆదిపురుష్, సలార్, మరియు కల్కి చిత్రాల తర్వాత ప్రభాస్ ఖాతాలో చేరిన ఆరో రూ. 100 కోట్ల ఓపెనర్ ఇది. దీంతో ఇండియాలో ఈ ఘనత సాధించిన ఏకైక హీరోగా ప్రభాస్ చరిత్ర సృష్టించారు. తెలుగు రాష్ట్రాల్లో రూ. 58 కోట్ల వసూళ్లను సాధించగా.. కర్ణాటక / ఇతర రాష్ట్రాల్లో రూ. 18 కోట్లు, ఓవర్సీస్‌లో రూ.36 కోట్లు రాబట్టినట్లు సమాచారం.



# సంక్రాంతికి అమెజాన్‌లో దండోరా రిలీజ్

తెలంగాణ పల్లెటూరి నేపథ్యం, కుల వివక్ష వంటి సున్నితమైన సామాజిక అంశంతో తెరకెక్కిన 'దండోరా' చిత్రం ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. ప్రమోషనల్ కంటెంట్‌తో మంచి బజ్ క్రియేట్ చేసిన ఈ సినిమాపై, విడుదలకి ముందు నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలు మరింత ఆసక్తిని పెంచాయి. అయితే థియేటర్‌లలో అలరించిన ఈ చిత్రం తాజాగా ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ చిత్రం జనవరి 14 నుంచి తెలుగుతో పాటు తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతుంది. శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మనికా చిక్కాల, మౌనికా రెడ్డి, బిందు మాధవి, రాధ్య, అదితి భావరాజు తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటించగా.. మురళీకాంత్ దర్శకత్వం వహించాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. తెలంగాణలోని తుళ్లూరు అనే గ్రామం చుట్టూ ఈ కథ తిరుగుతుంది. ఆ ఊరిలో కుల వివక్ష వేళ్లూనుకుపోయి ఉంటుంది. ఎంతలా అంటే, తక్కువ కులానికి చెందిన వారు మరణిస్తే వారి అంత్యక్రియలు కూడా ఊరికి దూరంగా, ఎవరికీ కనిపించని చోట నిర్వహించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో అగ్ర కులానికి చెందిన రైతు శివాజీ (శివాజీ) హఠాత్తుగా మరణిస్తాడు. అయితే కొన్ని కారణాల వల్ల ఆయన శవాన్ని అగ్రకుల స్మశాన వాటికలో దహనం చేయడానికి వీల్లేదని ఆ కుల పెద్దలు అడ్డుతగులుతారు. దీంతో తన తండ్రికి గౌరవప్రదమైన అంత్యక్రియలు నిర్వహించాలని కొడుకు విష్ణు (నందు), కూతురు సుజాత (మనికా చిక్కాల), ఊరి సర్పంచ్ (నవదీప్) కలిసి పోరాటం మొదలుపెడతారు.




PUBLISHEDBYG.KALPANAANDPRINTEDATYAGNAPRINTERSANDPUBLICATIONS,H.NO18105/4,OPPHANUMANPET,MALKAJGIRI(M)MEDCHAL500047,MEDCHALMALKAJGIRIDISTRICT,TELANGANAPUBLISHEDFROMH.NO02 66/254,MALLAREDDY NAGARPHASE1,GAJULARAMARAM,QUTHBULLAPUR,MEDCHAL500055,DISTRICTMALKAJGIRI,TELANGANA,EDITOR:G.DAYAKARREDDY,RNI:TELTEL/2022/83927,PHONENUMBER9908293393,04045046154